


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 124 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 14-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

### గాడితప్పిన వ్యవస్థను సరిచేయడానికి సమయం పట్టింది

దాదాపు 10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం

పెన్షన్లకు ఏటా 37 వేల కోట్లు, నెలనెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నాం

ధాన్యం కొనుగోలులో రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు, పారదర్శకతకు పెద్దపీట

కూటమిలో జనసేన పార్టీకి ఎక్కువ బాధ్యత, పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ముందుకెళ్తాం

కేంద్రం నుంచి రాష్ట్రానికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందుతోందంటున్న నాదెండ్ల



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని,

## మహోద్యమంలా వనమహోత్సవం



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన మిగతా 2లో

## మద్యం విధానంతో నాకు సంబంధం లేదు

### అది మంత్రి మండలి పరిధిలోని వ్యవహారం

మంత్రివర్గ నిర్ణయాన్ని బేవరేజెస్ కార్పొరేషన్ అమలు చేస్తుంది

నిరాధార ఆరోపణలతో న్యాయస్థానాన్నీ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది

వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని ముందస్తు బెయిల్ ఇవ్వండి

ప్రభుత్వ కౌంటర్‌కు హైకోర్టులో ఎంపీ మిథున్‌రెడ్డి సమాధానం..



అమరావతి: మద్యం విధానం పూర్తిగా రాష్ట్ర మంత్రి మండలి పరిధిలోని వ్యవహారమని, అందులో పార్లమెంటు సభ్యుడికి ఎలాంటి పాత్ర ఉండదని రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి హైకోర్టుకు నివేదించారు.

## కేసీఆర్ విజయాలపై బురదజల్లే ప్రయత్నం



- కేసీఆర్ సాధించిన విజయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు.
- పాలన చేతకాక రేవంత్‌రెడ్డి ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.
- గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రాణహిత-చేవెళ్లకు ఎందుకు సాధించలేకపోయిందని ప్రశ్నించారు.

కేసీఆర్ సాధించిన విజయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తున్నదని మిగతా 2లో

## నేను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి

# ఎంట్రీ లేదు

### రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువు

### మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో చర్చ జరగలేదు

### రెండు రోజుల్లో కాళేశ్వరం డాక్యుమెంట్లు బయటపెడతాం

తెలంగాణ ప్రాజెక్టులకు కిషన్ రెడ్డి నిధులు తేలేదు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తాను పదవిలో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఆ కుటుంబమే తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన శత్రువని మిగతా 2లో



## కేసీఆర్ ఓపెన్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదు




- మాజీ సీఎం కేసీఆర్‌కాళేశ్వరం కమిషన్ విచారణపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు.
- ఇప్పటి వరకు విచారణకు వచ్చిన అందరూ కమిషన్ ముందు ఓపెన్ కోర్టులో సమాధానాలు చెప్పారని... కేసీఆర్ కమిషన్ ముందు ఎందుకు వన్ టు వన్ అడిగారో చెప్పాలని డిమాండ్ చేశారు.

న్యూఢిల్లీ, : మాజీ సీఎం కేసీఆర్‌కాళేశ్వరం కమిషన్ విచారణపై కాంగ్రెస్ ఎంపీ మిగతా 2లో

## లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లో హింసాత్మక నిరసనలతో పాక్షిక కర్ఫ్యూ

రాత్రి 8 నుంచి ఉదయం 6 వరకు కర్ఫ్యూ



అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన మిగతా 2లో

## దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

వాషింగ్టన్‌లో సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేయొద్దని ట్రంప్ సూచన

ఆందోళనకారులపై “చాలా తీవ్రమైన బలప్రయోగం” ఉంటుందని హెచ్చరిక



అమెరికా సైన్యం 250వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శనివారం వాషింగ్టన్‌లో నిర్వహించ తలపెట్టిన సైనిక పరేడ్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపేవారిపై మిగతా 2లో

## 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

ఈయూ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న మెక్రాన్

యువతలో హింసా ప్రవృత్తి పెరుగుదలపై ఫ్రాన్స్ ఆందోళన



చిన్నారులు, యువతపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మిగతా 2లో

## చంద్రబాబు మీది కూటమి ప్రభుత్వం కాదు.. వంచన ప్రభుత్వం



- ఏపీలో అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. వంచన ప్రభుత్వం అని మండిపడ్డారు శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ.
- ఏడాది పాలన తర్వాతకూడా, చేసిన వాగ్దానాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడంలేదు.

విజయవాడ: ఏపీలో అధికారంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. వంచన ప్రభుత్వం అని మండిపడ్డారు మిగతా 2లో

ఒప్పందంలో భాగంగా ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు

పొదిలిలో మహిళలు, పోలీసులపై వైసీపీ సైకోల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా: మంత్రి లోకేశ్

మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామన్న మంత్రి

జగన్ మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని విమర్శ

ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలను వేశ్యలని కూసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారని ఫైర్

యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ సైయెంట్, ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు.

ఇది త్రైపాక్షిక ఒప్పందం.

## సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

### సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీఎస్ఎస్ డీసీ అవగాహన ఒప్పందం

### యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి సహకారం



యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ సైయెంట్, ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో మిగతా 2లో

## మహిళలకు జగన్, భారతి క్షమాపణ చెప్పాలి




- పొదిలిలో జరిగిన రాళ్లదాడి ఘటనపై ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా స్పందించారు.
- ఈ ఘటన వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూండాల ప్రమేయం ఉన్నదని ఆమె ఆరోపించారు
- జగన్ మార్క్ అరాచకం మళ్లీ బయటపడింది.

# లాస్ ఏంజెలెస్‌లో పాక్షిక కర్ఫ్యూ

వలసదారుల అరెస్టులకు వ్యతిరేకంగా చెలరేగిన హింసాత్మక నిరసనలు, దహనాలు, "లూటీల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం నుంచి పాక్షిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు మేయర్ కారెన్ బాస్ ప్రకటించారు. ఈ పరిణామం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.లాస్ ఏంజెలెస్ డౌన్‌టౌన్‌లోని కొన్ని ప్రాంతాల్లో నిన్నటి నుంచి పాక్షిక కర్ఫ్యూ అమల్లోకి వచ్చిందని మేయర్ కారెన్ బాస్ తెలిపారు. రాత్రి 8 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఈ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని, అవసరాన్ని బట్టి కొన్ని రోజుల పాటు కొనసాగవచ్చని ఆమె వివరించారు. అయితే, కర్ఫ్యూ ప్రాంతాల్లో నివసించే వారికి, అక్కడ పనిచేసే ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు.గతవారం లాస్ ఏంజెలెస్‌లో రోజువారీ కూలీలు, కార్మికులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. హోం డిపో పార్కింగ్ స్థలంలో, ఒక వస్త్ర తయారీ కంపెనీలో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అధికారులు 40 మందికి పైగా వలసదారులను అదుపులోకి తీసుకోవడంతో శుక్రవారం నుంచి ఉద్రిక్తతలు రాజుకున్నాయి. ఈ దాడులే ప్రస్తుత అశాంతికి మూలకారణమని మేయర్ బాస్ పేర్కొన్నారు.నగరంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తోందని, దీనిని అదుపులోకి తీసుకురావడానికి లాస్ ఏంజెలెస్ పోలీస్ విభాగానికి అదనపు సహాయం అవసరమని మేయర్ కారెన్ బాస్ అంగీకరించారు.

## దేశాన్ని ద్వేషించే వారే నిరసనలకు పాల్పడతారు

"చాలా తీవ్రమైన బలప్రయోగం" ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దేశాన్ని ద్వేషించేవారే ఇలాంటి నిరసనలకు పాల్పడతారని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలను ట్రంప్ నార్త్ కరోలినాలోని ఫోర్ట్ బ్రాగ్‌లో సైనిక దళాల 250వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా చేశారు. ఈ వేడుకలు శనివారం నాటి కవాతుతో ముగుస్తాయి, అదే రోజు ట్రంప్ 79వ జన్మదినోత్సవం కూడా కావడం గమనార్హం. ఫోర్ట్ బ్రాగ్‌లో అమెరికా సైన్యం నిర్వహించిన క్లిష్టమైన దాడి, హెలికాప్టర్ దాడి, ఒక భవనంపై జరిపిన దాడి ప్రదర్శనలను ట్రంప్ వీక్షించినట్లు సిన్హువా వార్తా సంస్థ నివేదించింది.నార్త్ కరోలినాకు బయలుదేరే ముందు ఓవల్ ఆఫీస్ నుంచి ట్రంప్ మాట్లాడుతూ.. సైనిక కవాతు సందర్భంగా గుమిగూడే నిరసనకారులను "చాలా పెద్ద బలంతో" ఎదుర్కోవాల్సి ఉంటుందని, శాంతియుత ప్రదర్శనలు, హింసాత్మక ఘర్షణల మధ్య ఎటువంటి తేడా చూపకుండా ఈ హెచ్చరిక చేశారని న్యూయార్క్ టైమ్స్ ఈ పరిణామంపై వ్యాఖ్యానించింది.

## 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచన

15 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా కట్టడి చేసేందుకు త్వరలోనే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్వయంగా వెల్లడించారు. ఈ నిర్ణయం అమలైతే, ప్రపంచంలో ఇలాంటి కఠిన నిబంధనలు విధించిన రెండో దేశంగా ఫ్రాన్స్ నిలవనుంది.ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఒక పాఠశాలలో జరిగిన దారుణ ఘటన ఈ నిర్ణయానికి మరింత బలం చేకూర్చినట్లు తెలుస్తోంది. తన బ్యాగును తనిఖీ చేస్తున్న పాఠశాల సిబ్బందిపై 14 ఏళ్ల విద్యార్థి కత్తితో దాడి చేసి ప్రాణాలు తీసిన ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే అధ్యక్షుడు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఒక ప్రముఖ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెక్రాన్ మాట్లాడుతూ, "15 ఏళ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాల వినియోగాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఏదైనా ఉమ్మడి నిర్ణయం తీసుకుంటుందేమోనని కొన్ని నెలల పాటు వేచి చూస్తాం. ఒకవేళ ఈయూ నుంచి ఎలాంటి స్పందన రాకపోతే, ఫ్రాన్స్ ప్రభుత్వమే ఈ నిషేధాన్ని అమలు చేస్తుంది" అని స్పష్టం చేశారు.యువతలో హింసాత్మక ధోరణులు నానాటికీ పెరిగిపోతున్నాయని, డిజిటల్ వేదికలపై ఎలాంటి పర్యవేక్షణ లేకుండా పిల్లలకు అందుబాటులో ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

## కేసీఆర్ విజయాలపై బురదజల్లే ప్రయత్నం

మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. పాలన చేతకాక రేవంత్‌రెడ్డి ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రాణహిత-చేవెళ్ల ఎందుకు పూర్తిచేయలేకపోయిందని ప్రశ్నించారు. అసలు సాధ్యం కాని ప్రాజెక్టును అమల్లోకి తెచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు.నీళ్లు లేని చోట కాంగ్రెస్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టిందని.. ఎలాంటి అనుమతులు లేకుండానే చేపట్టారని ఆరోపించారు. కేవలం 16 టీఎంసీల ప్రాజెక్టుతో లాభం లేదని ఉద్యమ సమయంలోనే చెప్పామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తాగు, సాగునీటి అవసరం తీరుతుందని చెప్పారు. అందుకే కేసీఆర్ ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. కాళేశ్వరం ప్రారంభం నుంచే కాంగ్రెస్ విషం చిమ్ముతూనే వచ్చిందని అన్నారు. మంత్రి మండలి, నిపుణులు, కేంద్ర జలసంఘం సూచనలు, పొరుగు రాష్ట్రం అనుమతులతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందని తెలిపారు. అత్యంత వేగంగా ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి సాగునీరందించామన్నారు.

## కేసీఆర్ ఓపెన్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదు

చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇప్పటి వరకు విచారణకు వచ్చిన అందరూ కమిషన్ ముందు ఓపెన్ కోర్టులో సమాధానాలు చెప్పారని... కేసీఆర్ కమిషన్ ముందు ఎందుకు వన్ టు వన్ అడిగారో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అసలు ప్రభుత్వానికి కుట్ర చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ అని అన్నారు. తెలంగాణను అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి 48 లక్షలు ఎకరాలకు నీళ్లు అందించినట్టు వారు చెబితే సమర్థించే వాళ్ళమన్నారు.కమిషన్ ముందు వన్ టూ వన్ మాత్రమే సమాధానం చెప్తానని కేసీఆర్ ఎందుకు అన్నారని.. వన్ టూ వన్ మాట్లాడాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కేటీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టు చైనాలో కట్టి ఉంటే ఉన్నతమైన అవార్డు వచ్చేదని కేటీఆర్ అంటున్నారని.. చైనాలో ఇలాంటి ప్రాజెక్టు కేసీఆర్ కట్టి ఉంటే ఈరోజు ఆయన్ను ఉరి తీసేవారని వ్యాఖ్యలు చేశారు. రూ. 30 వేల కోట్లు అయ్యే ప్రాజెక్టుకు లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. చైనాలో ఇలాంటి కమిటీ వేస్తే రెండు రోజుల్లో కేసీఆర్‌ను ఉరి వేసేవారన్నారు. కేసీఆర్‌కు ఏ దేశంలో అత్యున్నత అవార్డు ఇస్తారో చెప్పాలన్నారు.ఐకేపీ సెంటర్లో గతంలో కంటే ఈసారి వడ్లు ఎక్కువగా కొనుగోలు చేశామన్నారు. కేసీఆర్ హయాంలో ఎప్పుడు సన్న బియ్యం తినిపించలేదన్నారు. అధికారం కోల్పోయిన బాధ బీఆర్ఎస్ నేతల్లో ఉందన్నారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'మీ ఇంట్లో మీ మీరు పంచాయతీలు పెట్టుకున్నట్టు డ్రామా' చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లులు, రాష్ట్రంలో సన్న బియ్యం, భూ భారతి వంటి బ్రహ్మాండమైన పథకాలు వచ్చాయన్నారు. ప్రజలను డైవర్షన్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పరిపాలించి కట్టిన ప్రాజెక్టు కూలిపోయిందని అన్నారు. నిజాం సాగర్, కడియం ప్రాజెక్ట్, లోయర్ మానేరు, సింగూర్ డ్యాం కాంగ్రెస్ హయాంలో కట్టాం ఎక్కడ కూలిపోలేదని తెలిపారు.

## మహిళలకు జగన్, భారతి క్షమాపణ చెప్పాలి

పొదిలిలో జరిగిన రాళ్లదాడి ఘటనపై ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూండాల ప్రమేయం ఉన్నదని ఆమె ఆరోపించారు.'జగన్ మార్క్ అరాచకం మళ్లీ బయటపడింది. మహిళలపై, పోలీసులపై కూడా రాళ్లతో దాడికి తెగబడ్డారు. శాంతి భద్రతలను అభద్రతంగా చేసి, దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు' అంటూ అనిత మండిపడ్డారు.అనిత మాటల ప్రకారం,, గుంపులుగా కూడిన వైసీపీ కార్యకర్తలు ఉద్దేశపూర్వకంగా ఘర్షణలకు దారితీశారని, తర్వాత తమపై విమర్శలు మోపేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. 'వారు సృష్టించిన సమస్యలనే ప్రజల కళ్లకు చర్మించేందుకు విపరీత ప్రచారాన్ని చేస్తున్నారు. ఇటువంటి మోసపూరిత చర్యలు ప్రజలు ఆమోదించరని,' ఆమె చెప్పారు.వైసీపీ నాయకులైన కొమ్మినేని శ్రీనివాస్, కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు మహిళల మనసును గాయపరిచాయనీ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అనిత చెప్పారు. 'మహిళలకు జరిగిన అవమానానికి జగన్, ఆయన భార్య భారతి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మహిళల గౌరవానికి పెద్దపీట వేస్తుందని, ఏవైనా దాడులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## చంద్రబాబు మీది కూటమి ప్రభుత్వం కాదు.. వంచన ప్రభుత్వం

శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ. తల్లికి వందనంపై ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లికి వందనం కాదు.. వంచన. మొత్తం పిల్లలు 87,41,885, ఇస్తామంటున్నది 67,27,164 మందికి, కాని ప్రకటించిన నిధులు ప్రకారం చూస్తే 58 లక్షల మందికే. అదికూడా పూర్తిగా ఇస్తారో లేదో?. దాదాపుగా 29 లక్షల మంది పిల్లలకు మోసమే కదా?. పథకం అమలుకు కావాల్సింది ఏడాదికి రూ.13,050 కోట్లు. గత ఏడాది పూర్తిగా ఎగనామం, రెండేళ్లకు ఇవ్వాల్సింది రూ.26,100 కోట్లు. ఈ ఏడాది రూ.8,745 కోట్లు ఇస్తామని ప్రకటన. ఇది వంచన కాదాఎన్నిలకు ముందు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరుతో ప్రజలకు హామీలుఇచ్చి, వాటిని అమలు చేయకుండా ఏడాదికాలంపాటు చంద్రబాబు కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా, అరాచకంగా పరిపాలన చేసింది. ఏడాది పాలన తర్వాతకూడా, చేసిన వాగ్దానాలను అమలు చేయాలనే చిత్తశుద్ధి కనిపించడంలేదు. ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. తల్లికి వందనం అమలు చేసేస్తున్నామంటూ కూటమి ప్రభుత్వం జారీచేసిన ప్రకటన చూస్తే ప్రజలను ఏరకంగా వంచిస్తున్నారో అర్థం అవుతోంది. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం, ప్రతిఏటా క్రమం తప్పకుండా అమలవుతుంటే, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపథకాన్ని రద్దుచేసి గత విద్యాసంవత్సరంలో తల్లులకు డబ్బులు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు.రాష్ట్రంలో మొత్తంగా ఉన్న పిల్లలు 87,41,885, కాని ప్రభుత్వం 67,27,164 మంది మాత్రమే ఇస్తామంటోంది. తీరా ప్రకటించిన డబ్బులు చూస్తే కేవలం 58 లక్షల మందికే. ఇది మోసం కాదా? వంచన కాదా?యూడీఐఎస్ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒకటో తరగతినుంచి ఇంటర్మీడియట్ వరకూ చదువుకుంటున్న విద్యార్థులు దాదాపుగా 87,41,885 మంది ఉన్నారు. చంద్రబాబునాయుడుగారు తన మేనిఫెస్టోలో ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. దీని ప్రకారం మొత్తంగా ఏడాదికి ఇవ్వాల్సింది రూ.13,050 కోట్లు. గత ఏడాది ఒక్కపైసా ఇవ్వలేదు.గత ఏడాది బకాయిలతో కలిపి ఈ ఏడాది చెల్లించాల్సింది రూ.26,100 కోట్లు. కాని, ఈ ఏడాది రూ.8,745 కోట్లు మాత్రమే ఇస్తున్నట్టుగా

# నేను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదు

ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ఎడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, మంత్రులకు శాఖల కేటాయింపు అంశంపై ఢిల్లీలో అధిష్ఠానంతో ఎటువంటి చర్చలు జరగలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత పార్టీలోని ముఖ్య నేతలందరితో సంప్రదింపులు జరిపి, ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమే అధిష్ఠానంతో చర్చించినట్లు రేవంత్ రెడ్డి వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను బహిర్గతం చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, ఇతర అంశాలపై స్పష్టత ఇస్తామని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా కిషన్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు తీసుకురాలేకపోయారని ఆయన విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు.

కేసీఆర్ ఫ్యామిలీపై

అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని కామెంట్స్ చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

కిషన్ రెడ్డిపై ఫైర్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు.నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కేటాయించిన శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు కార్మిక శాఖతో పాటు గనులు, భూగర్భ వనరుల శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు.ఈ తాజా విస్తరణతో తెలంగాణ క్యాబినెట్‌లోని మంత్రుల సంఖ్య 15కు చేరింది. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలలో ఎలాంటి మార్పులు చేయకుండా, ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న శాఖలనే కొత్తగా నియమితులైన మంత్రులకు కేటాయించడం గమనార్హం.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలోనూ ప్రీ ప్రైమరీ తరగతులు నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ బోధించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్ విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ ఆదేశాలతో 210 ప్రభుత్వ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించేలా తెలంగాణ విద్యాశాఖ అనుమతులిచ్చింది. నర్సరీ, ఎల్కేజీ, యుకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరి తరగతులు ప్రారంభం కానున్నాయి.

# సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషిచేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఆ-జూా=జు , ఆ-జూాఖీజు కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టిసారించనున్నారు. బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ ప్ కోసం శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషిచేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్ గా ఏపీఎస్ఎస్ డీసీ వ్యవహరించనుంది.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ ఎండీ, సీఈఓ జి.గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.రఘు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, సైయెంట్ సంస్థ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, ఏఐసీటీఈ వైస్ ఛైర్మన్, కేంద్ర విద్యాశాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ అభయ్ జేరే, సైయెంట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పొరేట్ ఫంక్షన్స్ హెడ్ డాక్టర్ పీఎన్ఎస్వీ నరసింహం, ఏఐసీటీఈ, కేంద్ర విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్ సాహూ, బీవీఆర్ స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సీఈఓ డాక్టర్ సుధాకర్ పి. ఏపీ విట్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ ఎస్.వి కోటా రెడ్డి, సైయెంట్ లిమిటెడ్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్స్ సీనియర్ డైరెక్టర్ కృష్ణ మోహన్ దీవి తదితరులు పాల్గొన్నారు.పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, పోలీసులపై వైసీపీ సైకోల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామన్నారు. జగన్ మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారు. ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలను వేశ్యలని కూసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారని లోకేశ్ విమర్శించారు. సొంత తల్లిని, చెల్లిని మెడ పట్టి బయటకు గెంటేశారని దుయ్యబట్టారు. తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చారని, సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశేనని లోకేశ్ అన్నారు. మహిళలపై వైసీపీ నేతలు ఒళ్లు బలిసి మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై వైసీపీ చేసిన దాడికి జగన్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుంది. 100 జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లర గాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం.. చివరకు శాఖలు కేటాయించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారుబీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరికాసేపట్లో కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు.

# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెంచిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు.పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు.

# మద్యం విధానంతో నాకు సంబంధం లేదు

మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని బెవరేజెస్ కార్పొరేషన్ అమలు చేస్తుందన్నారు. ఈ విషయం దర్యాప్తు సంస్థ సీఐడీకి బాగా తెలిసినా ఉద్దేశపూర్వకంగా మాస్టర్ మైండ్ అంటూ తనపై పదేపదే ఆరోపణలు చేస్తోందని, తన పాత్ర ఉందని నిరూపించే ఒక్క ఆధారాన్ని కూడా చూపడం లేదని తెలిపారు. కోర్టు ముందు కూడా ప్రాథమిక ఆధారాలను ఉంచలేదని వివరించారు. మద్యం విధానానికి సంబంధించి లావాదేవీలతో ఎలాంటి సంబంధం లేదని.. విధానం మార్పునకు తనను బాధ్యుడిగా చేయడం తగదని తెలిపారు. తనను అరెస్ట్ చేసి తీరాలన్న వ్యూహంలో భాగంగా కోర్టును రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని మిథున్‌రెడ్డి నివేదించారు. మద్యం విధానంపై సీఐడీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మిథున్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన హైకోర్టు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని, ఆ కౌంటర్‌కు సమాధానం ఇవ్వాలని మిథున్‌రెడ్డిని ఆదేశించింది. ఈ మేరకు ఆయన సమాధానం ఇచ్చారు. ముందస్తు బెయిల్‌పై హైకోర్టు గురువారం విచారణ జరపనుంది. మిథున్‌రెడ్డి దాఖలు చేసిన కౌంటర్‌లోని ముఖ్యాంశాలు... "2014%-%19 మధ్య ప్రభుత్వ పెద్దలు లిక్కర్ మాఫియాను సృష్టించారు. వారికి దగ్గరగా ఉన్న సిండికేట్‌లో భాగమైన నాలుగైదు కంపెనీలకే 68 శాతం మద్యం తయారీ బాధ్యతలు అప్పగించి లబ్ధి పొందారు. రాయితీలు, పన్ను మినహాయింపులు, ఆయాచిత లబ్ధి, లైసెన్స్‌ల జారీలో అనుచిత ప్రయోజనాలు కల్పించారు. దీంతో రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల నష్టం వాటిల్లింది. లిక్కర్ షాప్‌ల లైసెన్సుల జారీ లాటరీలో రిగ్గింగ్‌కు పాల్పడి కావాల్సిన వారికే దుకాణాలు దక్కేలా చూశారు. మొత్తం 4,380 షాప్‌లలో 80 శాతం షాప్‌లపై గుత్తాధిపత్యం సాధించారు. ప్రైవేటు షాప్‌లు, ప్రివిలేజ్ ఫీజు తొలగింపుతో వేలాది బెల్టు దుకాణాలు పుట్టుకొచ్చాయి. మద్యాన్ని ఎమ్మార్పీ కంటే ఎక్కువకు అమ్మేందుకు 4,380 పర్మిట్ రూమ్‌లకు అనుమతులిచ్చారు. ఇలా వచ్చిన డబ్బును దారిమళ్లించారు. అమ్మకాలు గణనీయంగా పెరిగినా, ప్రభుత్వ ఆదాయం పెరగలేదు" అని వివరించారు.గత ప్రభుత్వం (2019%-%24)లో మద్యం విధానం పూర్తి పారదర్శకంగా ఉందని మిథున్‌రెడ్డి తెలిపారు. సంస్కరణలతో మద్యం వినియోగం తగ్గించాలన్న లక్ష్యాన్ని సాధించిందన్నారు. "లిక్కర్ మాఫియాను రూపుమాపడంతో పాటు బెల్ట్ షాప్‌లు, పర్మిట్ రూమ్‌లను రద్దు చేసి మద్యం వినియోగం తగ్గించే చర్యలు చేపట్టింది. మద్యం షాపులను 4,380 నుంచి 2934కి కుదించింది. 2014%-%19 మధ్య రూ.16,091 కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం 2023%-%24 నాటికి రూ.24,760 కోట్లకు చేరింది. దీన్ని కాగ్ నివేదికల్లో స్పష్టం చేసింది. ఖజానాకు నష్టం జరగలేదు. కాబట్టి గత ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలతో నష్టం వాటిల్లిందన్న దర్యాప్తు సంస్థ వాదన పూర్తి నిరాధారం" అని స్పష్టం చేశారు. మద్యం విధానం కేసులో కొందరు సాక్షులు తనకు వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇచ్చారని దర్యాప్తు సంస్థ చెబుతోందని, నిజానికి అవి బెదిరించి, భయపెట్టి తీసుకున్నవని మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థ తీరుపై కొందరు సాక్షులు, ఇతర నిందితుల కుటుంబసభ్యులూ హైకోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు.

## మహోద్యమంలా వనమహోత్సవం

వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షణాధికారిణి డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు.

అఖండ భూమి

శనివారం 14-06-2025

## ఘనంగా లూథర్ మెమోరియల్
# పౌండిషన్ ద్వారా అన్నదానకార్యక్రమం







**పుల్లలచెరువు మండలం (అక్కపాలెం. గ్రామం) జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** పాస్టర్ బందెల లూథర్ గారి వర్ధ%శీ%తి సందర్భముగా బందెల లూథర్ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా యర్రగొండపాలెం లోని "సన్ జో సేవాలయ ఆశ్రమంలో" అన్నదానం చేసి తదనంతరం పుల్లల చెరువు మండలం అక్కపాలెం గ్రామం నందు లూథర్ గారి జ్ఞాపకార్ధ కూడికకు సేవకులను ఆహ్వానించి అనంతరం 'వితంతు మహిళలకు చీరలు పంపిణీ' చేసిన ఫౌండేషన్ %Chairman% బందెల లింగయ్య , %Vice Chairman% నరసింహరావు, & Foundation సభ్యులు.

## నర్సీపట్నంలో పెందుర్తి ఎమ్మెల్యే
# పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు

### పేదలకు అన్నదాన కార్యక్రమం, దుప్పట్లు పంపిణీ




**నర్సీపట్నం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, 8వ వార్డు జనసేన ఇన్చార్జ్ పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం, దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ సర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రారంభించారు. అనంతరం వేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ బలోపేతంకు విశేష కృషి చేశారన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పార్టీ మరింత బలోపేతమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు యర్రంశెట్టి పాపారావు, రేగుబల్ల శివ, భవన నిర్మాణ కార్మిక సంఘం.. అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు, స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు సత్యప్రసాద్, ప్రవీణ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహిళల ఉచిత టైలరింగ్
# శిక్షణ తరగతులు ప్రారంభోత్సవం

### మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు.



**వేపాడ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడలోగల స్త్రీ శక్తి భవనంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ప్రారంభించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేతుల మీదుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని,కావున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అలాగే జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చొప్పెల్ల కాలువకు నీరు విడుదల
# చేసిన డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి



**ఆలమూరు, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల కాలువకు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి శుక్రవారం పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ కాలువ ద్వారా చొప్పెల్ల, నర్సిపూడి, మోదుకూరు,గుమ్మిలేరు, మండపేట గొల్లపుంత ప్రాంతాలలో 3,400 ఎకరాలు సాగు అవుతుంది. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ఈ కాలవపై సాగునీటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు ప్రకారం పంట పొలాలకు నీటిని అవసరమైనంత మేర వాడుకోవడం శ్రేయస్కరమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గనిరాజు,చొప్పెల్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడు పాలచర్ల సత్యనారాయణ,నీటిపారుదల శాఖ ఏఇ కృష్ణ త్రిమూర్తులు,లాకు సూపర్డెంట్ శేఖర్,సిబ్బంది శ్రీనివాస్,సురేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా తెలుగుదేశం కార్యాలయం లో ఘనంగా కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు




**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ ఏడాది సుపరిపాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చెసి సంబరాలు జరుపుకొన్నారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం సీనియర్ నాయకులు. బుగ్గయ చౌదరి, ఆలము నరసానా యుడు..ఆదినారాయణ. శ్రీధర్ చౌదరి. లింగారెడ్డి. కృష్ణ కుమారి. మణికంఠ. ఆదినారాయణ ( హమాలీ కాలనీ )మహిళా నాయకురాలు. విశాలాక్షి స్వరూప. బత్తిని లక్ష్మీ. సరళ. పలువురు నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు..

# వ్యవసాయ అధికారిగా గట్టా సుగుణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మండల వ్యవసాయ శాఖ అధికారిగా గట్టా సుగుణ బాధ్యతలు స్వీకరించారు మీరు నర్సీపట్నం హెడ్ ఆఫీస్ లో పనిచేశారు అక్కడనుండి బదిలీపై నాతవరం మండలం వ్యవసాయ అధికారిగా నియమితులయ్యారు

# జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం జరుపుకున్న నాతవరం టైలర్స్ యూనియన్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం సందర్భంగా నాతవరం గ్రామం శ్రీశ్రీ కోటమ్మ టైలర్స్ వెల్ఫేర్ అండ్ సొసైటీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద సమావేశం టైలర్స్ ఏర్పాటు చేసుకుని టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కొమ్మన శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం సందర్భంగా ముందుగా టైలర్స్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ దర్జీ కుట్టుపని పై ఆధారపడిన ఎన్నో కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే పని చేసే వారికి 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో మేము సైతం అంటున్న గుడిసె అది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో




**జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ ఆదోని మండలం లోని పెద్దతుంబలం నందు ఎరువక పండుగ పురస్కరించుకొని ఎదుల బండి పొట్టిలలో ఈరోజు ఉదయం ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతి 5000.00 రూపాయలు ను సజ్జలగూడం సంట్టేన్న టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ నరసప్ప చేతులమీదుగా ఇవ్వడం జరిగినది లు ఈ కార్యక్రమానికి నిర్వహించారు టీడీపీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసమే మా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు రాబోయే రోజులలో కూడా ప్రజల అవసరాల దృష్టిపెట్టుకొని ప్రజలకు నిరంతరం గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని శ్రీనివాస్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దతుంబలం టీడీపీ నాయకులు టీడీపీ %బాజ% నాయకుడు బేచ్చిగేరి ఈరన్న నాగరాజు రాంంజినేయుల్లు వీరేష్ నరసప్ప రామదాసు జె మాదాలపురంయ్య యానుముల ఈరన్న కార్యక్రమం నిర్వహించారు మొదలగు టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అహ్మదాబాద్ లో జరిగిన ఘోరమైన విమాన ప్రమాదంపై దిగ్భాంతి వ్యక్తం చేసిన కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

### ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భాజపా నాయకులు మాజీ సీఎం విజయ్ రూపాని అంజలి ఘటించారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం పక్కనే ఉన్న మెడికల్ విద్యార్థుల హాస్టల్ పై కూలిపోయిందిఅని ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. మొత్తం 290 మంది ఈ దుర్ఘటనలో మరణించారు. భారతదేశంలోనే అతిపెద్ద విమాన ప్రమాదంగా అభివర్ణించిన కొండబాబు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సీఎం విజయ్ రూపానికి ఎంతో భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థులకు అంజలి ఘటించారు..మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


## ఏపిటిడబ్ల్యూ అర్ ప్రిన్సిపాల్ గా నరసింహమూర్తి నియామకం



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం ఏపిట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా చుకల నరసింహమూర్తి నియమితులైయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఇక్కడ గురుకుల పాఠశాల లో భాద్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ అల్లు సన్యాసి నాయుడు అనంతగిరి మండలం తుమ్మలవలస లో ఉన్న ఏపిటి డబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ పై వెళ్లినట్టు అనంతగిరి గురుకుల పాఠశాల నుంచి వచ్చిన నూతన ప్రిన్సిపాల్ నరసింహమూర్తి తెలిపారు. అనంతరం ఆయన విలేకర్లు తో మాట్లాడుతూ ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ మరియు సీనియర్ అధ్యాపకులు గురుకుల పాఠశాల సహోపాధ్యాయిలతో కలిసి పనిచేస్తూ వారందరి సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి పర్చుటకు తగిన కృషి చేస్తానని నూతన ప్రిన్సిపాల్ చుకల నరసింహమూర్తి తెలియజేసారు.

## ఘనంగా 15వ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

### స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న పర్వత సురేష్..




**శంఖవరం, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శంకవరంలో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 15వ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు శ్రీమతి కనక లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు సుప్రభాత సేవతో ఆలయ అర్చకులు సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం,నిరాజనం మంత్రపుష్పములతో పలు రకాల పూజలు నిర్వహించారు. స్థానిక టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ స్వామి,అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. దాసరి లోవరాజు పర్వత సురేష్,జిజ్జి బాబు లను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సాలు వాలు వేసి సత్కరించారు.ఆలయం వార్షికోత్సవం పురస్కరించుకుని 18 రకాల పిండి వంటకాలతో మహా అన్నదానం నిర్వహించారు. దాసరి లోవరాజు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నీఆరాధించడం వల్ల ఆయురారోగ్య, ఐశ్వర్యములతో వర్ధిల్లుతారని,స్వామి అమ్మవార్ల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారి అప్పలరాజు,కనిగిరి బాబ్జి,బుర్ర శ్రీను,వెలుగుల రాంబాబు,రేలంగి సత్తిబాబు,పాలపర్తి రవణ,పడాల కృష్ణమూర్తి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు సమక్షంలోనే సమావేశం

### ఇన్చార్జి తాసిల్దార్ కుమార స్వామి




**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోతున్న వారితో అందరి సమక్షంలోనే సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్చార్జ్ తాసిల్దార్ కుమార స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో వర్తక సంఘం సభ్యులు ఎంపీపీ బడుగు రమేష్, ఇద్దరు సర్పంచులు పత్రిక మిత్రుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేకానీ మరే ఇతర ఉద్దేశాలతోఈ సమావేశం నిర్వహించలేదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారో వాటి ప్రకారమే ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ఉన్న షాపులను తొలగించడం జరుగుతుందన్నారు. రోడ్ల విస్తరణ లో భాగంగా అధికార్లు ప్రత్యేకంగా వ్యాపారులతో సమావేశం నిర్వహించాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తక్షణ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామని ఇంచార్జీ తహసీల్దార్ కుమారస్వామి స్పష్టం చేశారు.

# ప్రజలు దేవుళ్ళు కాలనీలు దేవాలయాలు

### చందానగర్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటిని తొలగించని పాలకులు.

### తెలంగాణ ఎవరి పాలయింది.. ఎవరు దోచుకుంటున్నారు..?

**హైదరాబాద్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రతినిధి, కే.బి.రాజు, ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడు లేక అగమ్య గోచరంగా మారిన శేర్లింగంపల్లి నియోజక వర్గం అన్నమో రామచంద్ర అంటూ అల్లాడే రోజులు ఆసన్నమయ్యాయని బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మారబోయిన రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లింగంపల్లి,చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలలో నిలిచిన నీరును తొలగించని వైనం, రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజక వర్గంలో దాపురించింది, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్ ప్రజలు దేవుళ్ళు కాలనీలో దేవాలయాలుగా మార్చేందుకు ముందుకు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఆయన సొంత డబ్బులతో రైల్వే బ్రిడ్జిలలో మర్చిపోయిన వర్షపు నీటిని లక్షల రూపాయలు వెచ్చించి బయటకి తొలగిస్తున్నారు, అయినా నిర్మాణాలు గతంలో 2009 సంవత్సరంలో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం పనులు చేపట్టడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇలాంటి సమస్యలను గమనించిన మారబోయిన రవి యాదవ్ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇంతకంటే సులభమైన మార్గం ఏమీ లేదని భావించి ప్రజలే దేవుళ్ళు పల్లెలు దేవాలయాలు గా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు, గత 15 రోజుల క్రితం అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీరు డ్రైనేజీ నీరు నిండిపోయిన వాన యజమానులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా నీరును తొలగించారు, అనుకోకుండా ప్రకృతి వైపర్యాల దృశ్య వరుణుడు కరుణించక అనేక ఇబ్బందులు శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్నారు, ఇన్ని సమస్యలు తలెత్తిన స్థానిక కార్పొరేటర్ ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తుందన్నారు, సమస్యల వలయంలో పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, హైటెక్ సిటీ మాదాపూర్ గచ్చిబౌలి పరిసర ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఎన్నికల సమయంలో మాకే ఓటేయండి అని చెప్పడమే కాక ప్రభుత్వ భూములనే కాక ఆక్రమించుకోవడం వీరికి అలవాటు పడిందని స్పష్టంగా చెప్పవచ్చున్నారు, దుష్ట శక్తులను అంతమొందించడానికి ఆయన కంకణం కట్టుకొని ప్రజా సమస్యల కోసం ముందడుగు వేశారు, అనేక పనులను ఆయన సొంత డబ్బులతో చేపించడంతో ప్రజలు హారతులు పడుతున్నారు, ఆయనకు ప్రజలు చెప్పే మాటలు ఇలా ఉన్నాయి, సారు మాకు ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఎక్కడ ఉంటారో తెలియదని సమాధానం చెబుతున్నారు, సమస్యలతో సతమతం అమవుతున్న కాలనీలను కాపాడటమే నా లక్ష్యమని రవి యాదవ్ ముందుకు రావడంతో కాంగ్రెస్ కార్పొరేటర్ ఎమ్మెల్యే గుండెల్లో రైళు పరిగెడుతున్నట్లు గుబులు పుట్టిస్తున్నారు, ఏది ఏమైనా ఆయన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేశారు, రాజీవ్ గృహకల్ప లో ప్రతిరోజు నీరు అందేందుకు కృషి చేస్తామన్నారు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయలేక నాచు వస్తుందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో అయ్యో మీ పరిస్థితి ఇంతగా మిగిలిపోయిందా అని కంటనీరు కార్చారు, రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచి తప్పకుండా మీ సమస్యలను పరిష్కరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇప్పిస్తానని, వాటితో పాటు స్థానిక సమస్యలను రోడ్లు డ్రైనేజీలు క్లీన్ చేపిస్తామని హామీ ఇచ్చారు, గోపి చెరువును మినీ ట్యాంక్ పండుగ మారుస్తామన్న కార్పొరేటర్ హామీలు నీతి మూటల పాలయ్యాయని అలాంటి వాటిని ప్రభుత్వంతో పరిష్కరించి నెరవేరుస్తామని చెప్పడంతో రాబోయే ఎన్నికల్లో మీరే గెలుపు పొందాలని ప్రజలు ఆయనకు మంగళ హారతులు



పడుతున్నారు, దీవెనలతో ముందుకు సాగుతున్న రవి యాదవ్ ప్రజలను దేవుళ్ళుగా మార్చి అర్ధరాత్రి ఆయనకు ఫోన్ చేస్తే వచ్చి జెసిబి లతో సమస్యలను పరిష్కారం చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 15 న దోమకొండలో సమూహిక అక్షరభ్యాస మహొత్సవం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** సామూహిక అక్షరాభ్యాస మహొత్సవం దోమకొండ గ్రామం , పరిసర ప్రాంత ప్రజలందరికీ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా 15-జూన్ ఆదివారం రోజున దోమకొండ గడికోట నందు సామూహిక అక్షరాభ్యాస మహొత్సవాన్ని నిర్వహిస్తున్నామనీ దోమకొండ గడికోట, గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంద సంస్థ అధికారి బాబ్జి, నేతుల గణేష్ లు తెలిపారు.. వేద పండితుల సమక్షంలో సరస్వతి పూజ అనంతరము చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుంది. అక్షరాభ్యాసానికి కావలసినటువంటి పూజా సామాగ్రిని పలకలను చిన్నారులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని వారి యొక్క బంగారు భవిష్యత్తుకు తోడ్పడు అందించాలని అన్నారు.ఈ యొక్క అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనదలచిన చిన్నారుల యొక్క తల్లిదండ్రులు సంప్రదించవలసిన నెంబర్ 9493143378,9441957951,9948137616 సెల్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు.

## బొగడ మీది బాజాన్న ఆక్రమించిన స్థలం ప్రభుత్వానిదే

-ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు..

-ఎకరం 38 గుంటల స్థలం విలువ సుమారు 60 కోట్లు..

-మూడు సంవత్సరాలుగా స్థల వివాదం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పెర్కిట్ కోటార్మూర్ లో గల డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 82/2/1/2 నిజాంసాగర్ కెనాల్ స్థలం ఎకరం 38 గుంటల భూమిని బోగడ మీది బాజన్న, రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి గత కొన్ని సంవత్సరాలుగా ఇతరులకు అద్దెకు ఇచ్చి లక్షలు సంపాదించాడు. గురువారం బదిలీ అయినా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉత్తర్వుల మేరకు శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి నీటిపారుదల శాఖ డి ఈ కృష్ణమూర్తికి స్వాధీనం చేశారు. ఆక్రమణకు గురైన స్థలంలో ఉన్న కోకాలను ఖాళీ చేయించాలని నీటిపారుదల శాఖ అధికారులు తాసిల్దార్ సత్యనారాయణ ను కోరారు.సుమారు 60 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని అధికారులు ఎట్టకేలకు స్వాధీనం చేసుకుని పంచనామా చేశారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వానికి కోట్లు విలువ చేసే స్థలం దక్కడంతో కోటార్మూర్, పెర్కిట్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్వేలో మండల సర్వేయర్ రత్నాకర్, ఆర్ ఐ దశరథ్, ఇరిగేషన్ ఏఈలు జాన్వి, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది అర్జున్, అన్వేష్, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో శుక్రవారం రెండు నూతన ఇందిరమ్మ గృహాలకు ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ముగ్గులు పోసి మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారురాలు 100 శాతం దివ్యాంగురాలు అయినా రాజమణికి ఈరోజు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన పత్రం అందజేసి మార్కౌట్ ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులను ఉద్దేశించి భీంగల్ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పేద వాళ్ళ కోసం ఇందిరమ్మ ఇండ్లు ఈ స్కీం నీ మంజూరైన పేదవాళ్లు వినియోగించుకోవాలని లబ్ధిదారులకు హితవు పలికారు. అదేవిధంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న ప్రదేశాలను సందర్శించడం జరిగింది.కార్యక్రమంలో కార్యదర్శి రజిత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్, సురేష్, శ్రీనివాస్, బడా భీంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం భీంగల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సమక్షంలో సమావేశం నిర్వహించారు. అధికారులని ప్రతి గ్రామంలో మంచి నీటి సమస్య ఉన్న చోటు వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. మండలంలో ఎంపీడీవో పరిధిలో ఏ పని ఉన్నా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గోంగపూల్ గ్రామంలో ఈరోజు శుక్రవారం నాడు ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ మండలం గోనుగొప్పుల గ్రామంలో ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలల్లో పుస్తకాల పంపిణి చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో హైస్కూల్ %ఎవీ% సార్ మరియు ప్రైమరి స్కూల్ %ఎవీ% సార్ మరియు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాల్కొండ ఇన్చార్జ్ సూపర్ చరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలకు అన్ని విధంగా అన్ని వస్తువులు అందజేస్తుందని మరియు మధ్యాహ్న భోజనం పిల్లలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు పిల్లల్ని పంపాలని తల్లిదండ్రులకు చరణ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు అనుభవం గల ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తుకి ఎంతో ముఖ్యమని చెప్పుకోవచ్చు ప్రైవేటు స్కూల్ లకు పంపకుండా మన గ్రామంలో ఉన్న ఈ స్కూళ్లకు మన పిల్లల్ని పంపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ సభ్యులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పిల్లలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఈనెల 20 వరకు రైతు భరోసా పథకం దరఖాస్తు స్వీకరణ

**సూర్యాపేట రూరల్, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకం వానాకాలం 2025 కు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణ సందీప్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకం కట్ ఆఫ్ తేది 05-06-2025 లోపు వచ్చిన రైతులు పథకానికి అర్హులన్నారు. రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పట్టా దారు పాసు పుస్తకం, ఆదార్ కార్డ్,బ్యాంకు అకౌంట్ పుస్తకం జిరాక్స్ లు తమ యొక్క క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకి అందజేయాలన్నారు. రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోడానికి చివరి తేది 20-06-2025 అని తెలిపారు .గతంలో రైతు భరోసా పథకానికి డబ్బులు వచ్చిన రైతులు ఎటువంటి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి ముత్తయ్య, స్వాతి, లక్ష్మీ అనూష,సుష్మ స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు, కార్యకర్త శివరాజ్ ఇటీవల అనారోగ్యానికి గురైన సంగతి తెలుసుకొన్న కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వారికి వారి కుటుంబ సభ్యులకు బిజెపి అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం చాలా బాధాకరం

కొండు బానేష్.మంచిర్యాల జిల్లా.కార్యదర్శి.రైతు సంఘం




**బెల్లంపల్లి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** గురువారం విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని త్వరగామంచిర్యాల జిల్లా రైతుకులి సంఘం కార్యదర్శి కొండూ బానేష్ ఒక ప్రకటనలో దిగ్భంతిని వ్యక్తం చేశారు.అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనకు విచార వ్యక్తం చేస్తూ ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ప్రమాదంలో 169 మంది భారతీయుడు 53 మంది ఇంగ్లాండ్ పౌరులు 1.కెనడియన్ మంది విమాన సిబ్బంది అదేవిధంగా విమానం కుప్పకూలిన ప్రాంతంలో 20 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ జరిగిన ఘటనపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు...

# భూభారతి రెవెన్యూ సరస్సుల ద్వారా స్వీకరించిన అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్.









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన అన్ని అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ మండలం పార్డిపెట్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఒక చక్కని వేదిక భూభారతి ఆర్ఓఆర్ చట్టం అని ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు పెట్టుకొంటె ప్రభుత్వ అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని సూచించారు. దరఖాస్తుల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కసరత్తును పరిశీలించి తమ సమస్యలను తీరుస్తారనే నమ్మకంతో రెవెన్యూ సదస్సులలో రైతులు భూ సంబంధ సమస్యలపై దరఖాస్తులు పెట్టుకుంటున్నారని. వారు పెట్టుకునే ప్రతీ ఒక ప్రతి అర్జీని మరియు ఆ అర్జీకి సంబంధించిన భూ వివరాలను రెవెన్యూ రికార్డులలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులన్నింటిని కచ్చితంగా ఆన్లైన్లో పొందుపరిచాలని, ఆలస్యం చేయకుండా అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి భూమికి సంబంధించిన త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ హిమబిందు మరియు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మొక్కలకు నీరు పోశారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇంకా ప్రారంభించని ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని ఎంపీడీవో శ్రీనివాస్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా లబ్ధిదారులు ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తాం...

పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాల కల్పనకి కృషి చేస్తా..

ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం..

తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలి..

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన లిసామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందజేస్తామని ఇందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అధికారులు అందరూ కలిసి విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని అన్నారు. పాఠశాల ఆవరణలో మౌలిక సదుపాయాలు అయిన త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల విషయంలో సౌకర్యాల కల్పనకి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అక్షర అభ్యాసం కార్యక్రమం పెట్టడం సంతోషం అని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ముందుకు రావాలి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదాతల నుంచి రక్తం సేకరించి పేద ప్రజలకు అందించాలి.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో రక్తదాన శిబిరాలను విరివిగా నిర్వహించి దాతల నుండి రక్తాన్ని సేకరించి పేద ప్రజల ఆరోగ్య ఆసరాల కొరకు వినియోగించేందుకు ప్రభుత్వానికి బ్లడ్ యూనిట్స్ ను అందించినందుకు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సేవలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ గుర్తించి ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సందర్భంగా గౌరవ రాష్ట్ర గవర్నర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా ఈనెల 14 వ తేదీ ఉదయం 10:30 గంటలకు హైదరాబాదులోని రాజ్ భవన్ లో అవార్డును అందుకోనున్నారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ తో పాటు నరేంద్ర ఆచార్య మట్ సంస్థాన్ కామారెడ్డి వారు కేటగిరి వన్ కింద అవార్డును స్వీకరించనున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

కైలాస్ శ్రీనివాసరావు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ నగరంలోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజును కలిసి ఆయనకు శాలువతో సత్కరించేసి శుక్రవారం అభినందించారు. మక్తల్ ఎమ్మెల్యే గా , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా, మాజీ మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన ఆయన సేవలను కొనియాడారు. ఆయన రాష్ట్రంలో మరిన్ని పదవులు పొంది అత్యున్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్సిల్ వార్ శ్రీకాంత్, కైలాస్ కార్తీక్ పాల్గొన్నారు.

## నేడే రక్తదాన శిబిరం మరియు ఉత్తమ రక్తదాతల పురస్కారాల కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) 12 వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 14 నుండి జూలై 6 వరకు జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ సూచనల మేరకు దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,జాతీయ అడ్వైజరీ బోర్డ్ సభ్యులు గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారి సహకారంతో తెలంగాణ సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే రేపు ఉదయం 09 గంటలకు నుండి మధ్యాహ్నం ఒకటి వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో మూడు సార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు ప్రశంస పురస్కారాలను,రక్తదానం చేసిన రక్త దాతలకు ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మధ్యాహ్నం ఒకటి గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ ఆర్ ఆర్ వరప్రసాద్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ప్రముఖ సమాజ సేవకులు గౌతమ్ లు రావడం జరుగుతుందని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006 నంబర్ కి సంప్రదించాలి అని అన్నారు.

## బిబిపేట్ మీదుగా ఫోర్ వే లైన్ రోడ్డును నిర్మించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట్ మీదుగా ఫోర్ వెల్ లైన్ నూతన రోడ్డును మంజూరు చేయాలని బిబిపేట మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు మొరపెట్టుకున్న బోర్ వెల్ రోడ్డు నిర్మాణం కు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రక్కనే డ్రైనేజీలు తెరిచి ఉండడంతో ప్రమాదాలు పొంచి ఉన్న అధికారుల అలసత్వం వల్ల ఖర్చు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఫోర్ వీల్ లైన్ మంజూరు చేయాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## బాలికల పాఠశాలను తరలించవద్దని తల్లిదండ్రుల ధర్నా..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలని అదే గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలకు తరలించాలని ప్రస్తుతం ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం సమంజసం కాదని శుక్రవారం జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాల అక్కడే ఉండాలని పిల్లల తల్లిదండ్రులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. డీఈవో వెంటనే తీర్మానం రద్దుచేసి విద్యార్థుల తల్లిదండ్రులను బాధపెట్టదని ఈ సందర్భంగా వారు తెలిపారు. లేదంటే పెద్ద ఎత్తున ధర్నాలను కొనసాగిస్తామని పిల్లల తల్లిదండ్రులు ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులు అత్యధికంగా ఉన్న బాలికల పాఠశాలను, బాలుర పాఠశాలకు తరలించడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేని జూనియర్ కళాశాలను బాలికల పాఠశాలకు తరలించాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. దీనిపై తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కాలేజీలను బతికించండి

ప్రత్యేక అధికారి హేమచందర్

**సూర్యాపేట, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచి వాటిని బతికించాలని సూర్యాపేట జిల్లా ప్రత్యేక అధికారి ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ హేమచందర్ అన్నారు శుక్రవారం నెమికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఏడాది కన్నా ఈ ఏడాది 30% అడ్మిషన్లను పెంచే బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని సూచించారు కళాశాల పరిసర ప్రాంతాల్లోని పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేర్పించాలన్నారు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ పాఠశాలకు అందిస్తుందని కళాశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్ లైబ్రరీ రీడింగ్ రూమ్స్ తరగతి గదులు ఫర్నిచర్ ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామన్నారు సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని వాటిల్లో ప్రవేశాల శాతం పెంచేందుకే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు ఎన్నికలు కళాశాలలో ఇప్పటివరకు 35 అడ్మిషన్లు జరిగాయని ఇంకా పెంచాల్సిన బాధ్యత అధ్యాపకులు తీసుకోవాలని కోరారు ప్రతి తరగతిలో 40 మంది విద్యార్థులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటివరకు వచ్చిన అడ్మిషన్లు చాలా తక్కువ అని అధ్యాపకులు ప్రతి పదో తరగతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు ఒక పాఠశాలకు ఒక ఇన్చార్జి చొప్పున ఏర్పాటు చేసి ఒక్కొక్కరు 20 అడ్మిషన్లు చేయాలని కోరారు జిల్లా ఇంటర్ విద్యా అధికారి భాను నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రతి కళాశాలను ఒకసారి సందర్శించి అధ్యాపకులకు చూచన చేశానన్నారు. జిల్లాలో గతంలో 2200 అడ్మిషన్లు ఉన్నాయని ఈ ఏడాది 3500 కు పెంచే బాధ్యత తీసుకున్నామన్నారు 15 రోజుల్లో పూర్తిస్థాయిలో అడ్మిషన్లు చేయిస్తామన్నారు కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గుణగంటి వెంకటేశ్వర్లు అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి
శనివారం 14-06-2025

# దేశ భవిష్యత్ తరగతిగదుల్లో నిర్మితమవుతుంది

కుడకుడ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను ఆకస్మిక సందర్శన

అక్షరభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సూర్యాపేట, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** దేశ భవిష్యత్ తరగతి గదుల్లో నిర్మితమవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి అడ్మిషన్ రిజిస్టర్ లు, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని,ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో నూతనంగా విద్యార్థులు చేరేలా చూడాలని సూచించారు.ప్రాథమిక పాఠశాల నుండి ఐదో తరగతి అయిపోయిన విద్యార్థులను వెంటనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతిలో చేర్పించే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 మంది నూతనంగా అడ్మిషన్ పొందారని ఉపాధ్యాయులు వివరించారు. తదుపరి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న షేక్ ఉమేజా,షేక్ హైరసభ లకు అక్షరభాస్యం చేపించి ఆంగ్లంలో ఏ బి సి డి లు రాపిచ్చారు.తదుపరి రెండో తరగతిలోని విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్ అందజేశారు. ప్రాథమిక స్థాయి నుండే మంచిగా చదువుకోని ఉన్నత స్థానాలకి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హెచ్ ఎస్ ఇంచార్జి హెడ్ మాస్టర్ కవిత, ఉపాధ్యాయులు వెంకట నర్సమ్మ,ప్రతాప్ కుమార్, రాజు,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అనురాధ,సత్తయ్య,కోటయ్య, రవీందర్ బాలచందర్ పాల్గొన్నారు.

# హత్యాయత్నానికి పాల్పడింది ఎంతమంది..

-కేసులయ్యింది ఆరుగురిపైనే..?

-మిగతావారు ఎక్కడ.. తప్పించుకున్నారా.. ఇప్పించారా..?

-సీసీ ఫుటేజీలను ఆధారం చేసుకోవాలి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి రొయ్యల సురేష్ పై సుమారు 40 మంది దుండగులు ఇనుప రాడ్డులతో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ పోలీసులు కేవలం ఆరుగురిపైనే కేసులు నమోదు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మసీదు దారిలో రోడ్డుకు అడ్డంగా పెట్టిన బైకును తీయాలి అని చెప్పినందుకు మహమ్మద్ షహబాజ్, అబ్దుల్ మజార్ లు మహమ్మద్ అస్లాం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బాస్, మహమ్మద్ ఫయాజులతో కలిసి రొయ్యల సురేష్ పై ఇనుప రాడ్డులతో దాడి చేసి ఇష్టమొచ్చినట్లు చితకబాదారు. బుల్లెట్ బండిని కాలుపై ఎత్తివేయడంతో కాలు ఫ్రాక్చర్ ఆర్మూర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలుకు ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. సురేష్ భార్య సౌమ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు 109, 292,2(5) సెక్షన్ల కింద ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం రొయ్యల సురేష్ పై సుమారు 30 నుండి 40 మంది దాడి చేశారని చెబుతున్నారు. సి సి ఫుటేజ్ లను పరిశీలించి హత్యాయత్నానికి పాల్పడిన మిగతా వారిపై కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశాం.**

రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని దాడికి పాల్పడిన ఆరుగురు పై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశామని ఎస్సై విక్రమ్ మీడియాకు తెలిపారు.





# ఆమిదాల గొంది పంచాయతీలో నిధులు స్వాహా



కార్యదర్శి పై స్థానికులు ఆరోపణ.

**మడకశిర, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మడకశిర మండలం ఆమిదాల గొంది పంచాయతీ కార్యాలయం నిండా అవినీతే జోరందుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు మరిచి నిధులు కాజేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు గ్రామ పంచాయతీ అభివృద్ధి స్థానిక అవసరాల కోసం ఖర్చు చేసేందుకు నిధులు కేటాయిస్తే ఆ పంచాయతీ కార్యాలయంలో మాత్రం అభివృద్ధిని మరచి నిధులు పక్కదోవ పట్టించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.బాధ్యతలు మరిచి నిధులు పంచిపెట్టడంలో ఆ కార్యదర్శి మామూళ్లకు అలవాటుపడో లేక అడిగే వారు లేరన్న ధీమాతోనో తెలియదు గానీ పంచాయతీ నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేసి దుర్వినియోగం చేసినట్లు పంచాయతీలో స్పష్టంగా కనిపిస్తోంది.స్థానిక సర్పంచ్ కార్యదర్శి కుమ్మక్కై అప్పనంగా మేసేశారు.దీనిపై వార్తలు పూర్తి వివరణ తెలుసుకునేందుకు ఆర్.టి.ఐ ద్వారా వివరణ కోరిన వారికి పిట్టకథలు చెబుతూ సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నారు.ఇష్టానుసారంగా బిల్లులను సొంత వ్యక్తుల పేర్లపై ఖర్చు చేసినట్లు బిల్లులు చూపిస్తున్నారు పంచాయతీకి ఖర్చు చేసిన లెక్కలు, వాటి కోసం చేసిన తీర్మానాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే అవినీతి బాగోతం బయటపడుతుంది. ఒక తాగు నీటి కోసమే ఖర్చు చేసిన లెక్కలను పరిశీలిస్తే ఆశ్చర్యాన్ని కలిగించే విషయాలు ఎన్నో బయటపడతాయి. సదరు కార్యదర్శి తన వాటా కోసం ఏకంగా ప్రభుత్వ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా చేస్తున్న వ్యక్తుల పేరు మీద బిల్లుల చేసి స్వాహా చేసినట్లు స్థానిక గ్రామస్తులు చర్చించుకోవడం చర్చనీయాంశం.అంతేకాకుండా శానిటేషన్ చేయకుండానే ఏకంగా బిల్లులు లక్షలు పెట్టుకున్నట్లు గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులు, మోటర్ పంపుల రిపేరీ వంటి వాటిపై తీర్మానాలు లేకుండానే బిల్లులు చెల్లించినట్లు స్పష్టమవుతోంది. "ఇలా పాపం తల పిడికెడు అన్నట్లు" ఎవరైనా ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగితే మామూలతో నోటికి తాళం, ప్లాస్టర్లు వేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాదు కూడదని సమాచారం కావాల్సిందే. అన్నవారికి సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్నట్లు సమాచారం. ఈ పంచాయతీ పై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు దృష్టి సారించి ఆమిదాల గొంది రికార్డులను పరిశీలిస్తే "చేపను మింగిన తిమింగలాలు" బయటకు వస్తాయని గ్రామ ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఆ పంచాయతీ కార్యాలయం పై కాస్త దృష్టి పెట్టి రికార్డులు పరిశీలించి పూర్తి విచారణ చేసి ఆ కార్యదర్శులు విధుల నుండి తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్ వివరణ రామకృష్ణ అనే వ్యక్తి నిధుల స్వాహా పై ఆర్.టి.ఐ చట్టం ద్వారా వివరణ కోరగా అతనికి పూర్తి సమాచారం అందించిన తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఆ వ్యక్తితో చరవాణి ద్వారా మాట్లాడిన రికార్డు కూడా తన చరవాణిలో ఉందని కావాలని ఆ వ్యక్తి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

# డ్వాక్రా మహిళలు పిల్లలకు ఎన్టీఆర్ విద్యా సంకల్పం

10 వేలు నుండి లక్ష రూపాయల వరకు






**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులోని మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. డ్వాక్రా సంఘాలలోని మహిళల పిల్లల చదువుకు భరోసానిచ్చేలా కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీని కోసం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' అనే స్కీంను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కీమ్ ద్వారా డ్వాక్రా మహిళల పిల్లల విద్యా వికాసానికి తోడ్పడేందుకు 4 % వడ్డీకే (35 పైసలు) రుణాలు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం స్త్రీనిధి ద్వారా డ్వాక్రా మహిళలకు 11% వడ్డీతో రుణాల్ని అందిస్తుండగా.. 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో 35 పైసలకే రుణాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా రుణాలను ఎల్ కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. డ్వాక్రా గ్రూపులోని మహిళల పిల్లల విద్యకు భరోసా కల్పించేందుకు 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం'అనే పేరుతో మరో పథకాన్ని శ్రీకారంచుట్టింది. ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు విద్యను అభ్యసిస్తున్న పిల్లలు ఉంటే వారికి అతి తక్కువ వడ్డీతో రుణం కల్పించే విధంగా ఈ పథకాన్ని ప్రభుత్వం రూపొందించింది. డ్వాక్రా మహిళలకు లోన్ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు చదువుకుంటున్న పిల్లలను కలిగి ఉన్నవారు ఆ విద్యార్థుల విద్య సక్రమంగా కొనసాగించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆ మహిళలకు నాలుగు శాతం వడ్డీతో రుణాలు ఇవ్వాని నిర్ణయించింది. పిల్లలను చదివేందుకు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా , వారు అధిక వడ్డీతో ప్రైవేట్ సంస్థల వద్ద , వ్యక్తులు వద్ద రుణాలను తీసుకుని అప్పుల ఊబిలోకి పోకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రమ గతమైన లోన్ మంజూరు చేయడం ద్వారా వారికి భరోసా కల్పించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ విభాగం ఎన్టీఆర్ విద్యా సంకల్పం పథకానికి నోడల్ డిపార్ట్మెంట్గా పని చేస్తోంది.

**ముఖ్య సమాచారం రుణం మంజూరు:** రూ.10 వేలు నుంచి రూ.లక్ష రూపాయల వరకు

**వడ్డీ:** నాలుగు శాతం వడ్డీ(35పైసలు)

**చెల్లింపులు:** రుణ మొత్తాన్ని వాయిదాల రూపంలో చెల్లించాలి

**గడువు:** 24 నుంచి 36 నెలల వ్యవధిలో రుణం మొత్తాన్ని చెల్లించాలి

ఎన్టీఆర్ విద్యా సంకల్పం పథకం యొక్క విధి విధానాలు

1.లోన్ తీసుకోవాలనుకునే మహిళలు ఖచ్చితంగా డ్వాక్రా సంఘాలలో సభ్యురాలై ఉండాలి. డ్వాక్రా సంఘంలోని సభ్యులుగా ఉన్న మహిళల పిల్లలు చదువుకుంటే వారికి లోన్ వచ్చే అవకాశం.

2.విద్యార్థులు ఒకటవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ మధ్య చదువుతూ ఉండాలి.

3.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు... కళాశాలలో ఎక్కడ చదివినా ఈ పథకానికి అర్హులే.

4.స్త్రీనిధి కార్యక్రమానికి అనుసంధానంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రూ.10వేల నుంచి లక్ష రూపాయలు వరకు రుణం మంజూరు అవుతుంది. వడ్డీ కేవలం 4శాతం మాత్రమే.

5.రుణాన్ని కనీసం 24 నెలలలో గరిష్టంగా 36 నెలల్లోగా వాయిదాల రూపంలో చెల్లించాలి.

6.లోన్ను కేవలం విద్యార్థుల యొక్క విద్యకు సంబంధించిన అంశాలు అయిన యూనిఫామ్ , పుస్తకాలు , ఫీజు చెల్లింపులు , విద్యకు సంబంధించిన ఇతర అంశాలకు మాత్రమే ఖర్చు చేయాలి. ఇందుకు సంబంధించిన రశీదులు సైతం అధికారులకు ఇవ్వాలి.

7.విద్యార్థుల రవాణా సౌకర్యం నిమిత్తం సైకిల్ కొనుగోలుకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.

8.ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అధికారులను డ్వాక్రా స్త్రీ నిధి అధికారులను సంప్రదించాలి.

# అంకాళమ్మ వారికి విశేష పూజలు..!



**శ్రీశైలం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం,విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ..!



**శ్రీశైలం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం లోకకల్యాణం కోసం దేవస్థానం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిపించబడుతుంది.ని మహాగణపతిపూజ అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

# బాధితురాలి వద్దకు.. మెజిస్ట్రేట్

బాధితురాలు నడవలేని పరిస్థితిలో..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా ఇరువురు కొట్లాడిన 185/2025 సీసీ నెంబర్ 391/2025 కేసులో ఇరువురు రాజి పడడంతో బాధితురాలు నడవలేని స్థితిలో ఉండడంతో మెజిస్ట్రేట్ సరళ రాణి మానవతా దృక్పథంతో కోర్టు హాల్ నుండి కిందికి వచ్చి బాధితురాలితో మాట్లాడి రాజి కుదీర్చారని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

హత్యాయత్నానికి పాల్పడింది ఎంతమంది..

-కేసులయ్యింది ఆరుగురిపైనే..?

-మిగతావారు ఎక్కడ.. తప్పించుకున్నారా.. ఇప్పించారా..?

-సీసీ ఫుటేజీలను ఆధారం చేసుకోవాలి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్): ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి రొయ్యల సురేష్ పై సుమారు 40 మంది దుండగులు ఇనుప రాడ్డులతో దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ పోలీసులు కేవలం ఆరుగురిపైనే కేసులు నమోదు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మసీదు దారిలో రోడ్డుకు అడ్డంగా పెట్టిన బైకును తీయాలి అని చెప్పినందుకు మహమ్మద్ షహబాజ్, అబ్దుల్ మజార్ లు మహమ్మద్ అస్లాం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బాస్, మహమ్మద్ ఫయాజులతో కలిసి రొయ్యల సురేష్ పై ఇనుప రాడ్డులతో దాడి చేసి ఇష్టమొచ్చినట్లు చితకబాదారు. బుల్లెట్ బండిని కాలుపై ఎత్తివేయడంతో కాలు ఫ్రాక్చర్ ఆర్మూర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కాలుకు ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్నాడు. సురేష్ భార్య సౌమ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు 109, 292,2(5) సెక్షన్ల కింద ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం రొయ్యల సురేష్ పై సుమారు 30 నుండి 40 మంది దాడి చేశారని చెబుతున్నారు. సి సి ఫుటేజ్ లను పరిశీలించి హత్యాయత్నానికి పాల్పడిన మిగతా వారిపై కేసు నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశాం.**

రొయ్యల సురేష్ భార్య సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని దాడికి పాల్పడిన ఆరుగురు పై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశామని ఎస్సై విక్రమ్ మీడియాకు తెలిపారు.

# మహిళ ఆత్మహత్యాయత్నం

కాపాడిన సిఐ విద్యాసాగర్.



**ఆలమూరు, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా బిక్కవోలు మండలానికి చెందిన పలివెల రాజు భార్య శైలజ వయస్సు 30 సంవత్సరాల ఆమె తన కుటుంబ కలహాల దృష్ట్యా ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో జొన్నాడ బ్రిడ్జ్ పై నుండి దూకే ప్రయత్నం చేయబోగా అదే సమయంలో అటుగా వెళ్లుచున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యా సాగర్ మరియు వారి సిబ్బంది ఆమెను రక్షించి, ఆమెను ఆలమూరు పోలీస్ స్టేషన్ కు తరలించి ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి ఆమె రక్త సంబంధీకులకు అప్పగించడమైనది.మహిళ ప్రాణాలను కాపాడిన సిఐ విద్యాసాగర్ ను,వారి సిబ్బందిని పలువురు అభినందించారు.

# మృతదేహానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ





**రొళ్ల, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** రొళ్ల మండలం బంద్రేపల్లికి చెందిన ఉగ్రే గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వేర్వేరుగా ఉగ్రే గౌడ్ మృతదేహానికి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్వీనర్ దాసిరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గురుమూర్తి, తదితర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# 42 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కేసు నమోదు చేసి,వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు.



**ఆలమూరు, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** అక్రమ రేషన్ బియ్యం రవాణా జరుగుతుందని ఇన్ఫర్మేషన్ రాగా ఆలమూరు ఎమ్మెస్ ఓ సిహెచ్ ఎస్ జి పద్మ శుక్రవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఇద్దరు విఆర్వోలను తీసుకుని జొన్నాడ హైవే వద్దకు వెళ్లి వాహనములు తనిఖీ చేస్తుండగా ముద్దాయిలు కర్రి రామారెడ్డి,విజ్జన సుదర్శన్ రావు, కాకిలేటి ప్రవీణ్ కుమార్, నిశ్చలకోల్ల జీవన్ కుమార్ లు అశోక్ లేలాండ్ దోస్త్ వ్యాన్ పై రూ.97,000/లు విలువ గల 42 బస్తాల ( 2110 కేజీల) పిడిఎస్ రేషన్ బియ్యం తరలిస్తుండగా స్వాధీన పరుచుకున్నారు.పిడిఎస్ రేషన్ బియ్యం,వ్యాన్ మరియు ముద్దాయిలను ఆలమూరు పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేయగా దానిపై ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనదని వారు తెలిపారు.

# ప్రతిరోజు యోగాంధ్ర కార్యక్రమాలు



**ఇచ్చాపురం, జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలను పాఠశాలలో విజయవంతంగా నిర్వహించాలని జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి సూచించారు. శుక్రవారం పాఠశాలలో వారితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో గత నెల 21వ తేదీ నుంచి యోగాంధ్ర పేరుతో యోగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈనెల 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రతిరోజు యోగాంధ్ర కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, యోగాభ్యసన కార్యక్రమాలను అందులో భాగం చేస్తూ యోగ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించాలని పేర్కొన్నారు. 21వ తేదీన సామూహికంగా భారీ స్థాయిలో వెయ్యి మంది విద్యార్థులతో పాఠశాలలో నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులను ఆదేశించారు.

# అసిస్ట్ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు అవగాహన

ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి

తహశిల్దార్ డి మంజునాథరెడ్డి



**యర్రగొండపాలెం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని తహశిల్దార్ డి మంజునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెం చెంచు కమ్యూనిటీ భవనం నందు. అసిస్ట్ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్కార్డు లేని వారికి డొమిసిల్ సర్టిఫికెట్ మంజూరు. చేసి తద్వారా ఆధార్కార్డులు ఇప్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది రకాల కార్డులలో ఉపాధి హామీ కార్డు ఒకటని చెప్పారు. పండ్ల తోటల పెంపకానికి చెంచులు ముందుకు రావాలన్నారు. అనంతరం 55 మంది చెంచులకు ఉపాధి హామీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిస్ట్ ఏరియా కో ఆర్డినేటర్ ఏ శ్రీనివాసరావు, టి మధు సుందర్రావు, షేక్ కమృద్దీన్, ఆర్ లక్ష్మా నాయక్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ డి వెంకట్రావు, కామ్లా నాయక్, ఆసిస్ట్ కార్యకర్తలు, వెంకటాద్రిపాలెం, గంజివారిపల్లి, పాలుట్ల సచివాలయ సిబ్బంది, చెంచు గ్రామాల వీటిడిఏ సభ్యులు, ఎస్ హెచ్ జి లీడర్లు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో తల్లికి
# వందనం వివరాల జాబితాలను ఏర్పాటు



**యర్రగొండపాలెం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** తల్లికి వందనం డేటా అంతా గ్రామ సచివాలయంలో ఉన్నాయి. అక్కడ అర్హులు, అనర్హుల వివరాలు పూర్తి స్థాయిలో ఉంచాం. తల్లితండ్రులు వాటిని పరిశీలించి వివరాలు తెలుసుకోవచ్చు. ఒకవేళ ఆనర్హుల లిస్టులో ఉన్నట్లు అయితే సంబంధిత పత్రాలు అప్లోడ్ చేయించాలని ఎంఈవో పి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన యర్రగొండపాలెంలోని సచివాలయాల్లో తల్లికి వందనం వివరాల జాబితాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది బ్యాంకు ఖాతాలు ఇనాక్టివ్లో ఉన్నాయి. బ్యాంకులో సంప్రదించి ఖాతా యాక్టివ్ చేయించుకోవాలి. ఎలిజిబుల్, ఇన్ ఎలిజిబుల్ లిస్టులో లేకుంటే హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ చేయించుకుంటే తల్లికి వందనం సొమ్ము జమ కావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ బద్దు నాయక్, పంచాయితీ కార్యదర్శి ఉమాదేవి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అసాధ్యం అనుకున్న "తల్లికి వందనం" సుసాధ్యం చేసి ప్రజల మనసులు గెలిచిన నాయకత్వానికి వందనం!

కూచిపూడి దుర్గాప్రసాద్, యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు, అమెరికా.





**యర్రగొండపాలెం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** నేను జన్మతోనే టీడీపీ కుటుంబ సభ్యుడినే. కానీ నిజం చెప్పాలంటే "తల్లికి వందనం" వంటి భారీ ఆర్థిక వ్యయం కలిగిన ఉచిత పథకాన్ని చంద్రబాబు నిజంగా అమలు చేస్తారా అనుకున్నానని దుర్గాప్రసాద్ అన్నారు.నా అంచనాలను తలకిందులు చేస్తూ, నేడు ఆ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం చూసి ఆశ్చర్యమేసింది, గర్వం కలిగింది. ఈ పథకం కేవలం ఓ హామీ మాత్రమే కాదు, ఇది ఒక ఆత్మగౌరవ పునర్నిర్మాణం. ఒక గొప్ప సంకల్పం. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కి తోడ్పాటు అందిస్తుందని ఒక నైపుణ్య నాయకుడు, నేడు చంద్రబాబు ఆలోచనలు, నిర్ణయాలు కాలానికి తగినట్లు మారుతున్నాయి దానికి తోడు లోకేష్ రాజకీయ చతురత.అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా నడిపే నాయకుడిగా, ఈ కూటమి ప్రభుత్వం ప్రజల్లో కొత్త ఆశలు నింపుతోంది. ఇది కేవలం ఓ పాలన కాక, ఓ కొత్త అధ్యాయం ప్రారంభంఅని ఇలాంటి దృఢమైన నాయకత్వానికి, ప్రజా సంక్షేమాన్ని మొదటి స్థానంలో పెట్టే ప్రభుత్వానికి మరోసారి మనస్ఫూర్తిగా వందనం చెబుతున్నానని కూచిపూడి దుర్గా ప్రసాద్ అన్నారు.

# మాజీ ప్రభుత్వ విప్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల బిఆర్ఎస్ భవన్ వద్ద తీవ్ర అస్వస్థతకు గురైన మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ని శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో కామారెడ్డి టిఆర్ఎస్ నాయకులు కలిసి పరామర్శించారు. ఆయన అనారోగ్యంతో ఆస్పత్రి చికిత్స పొంది తన నివాసానికి వచ్చిన అనంతరం వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మినారాయణ, మాసుల లక్ష్మినారాయణ, సంగి మోహన్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లద్దూరి కృష్ణ యాదవ్, పట్టణ యువత అధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్ తదితరులు పరామర్శించారు.

# మోర్తాడ్ లో గొడవకి పాల్పడిన యువకులపై కేసు నమోదు చేసిన మోర్తాడ్ ఎస్సై



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మోర్తాడ్ మండల్ లోని జరిగిన గొడవ వివరాలు ప్రకటించిన మోర్తాడ్ ఎస్ఐ మోర్తాడ్ ఎస్సై ఇచ్చిన వివరాలు ఇందు మూలంగా తెలియజేయునది మొన్నటి రోజు తేదీ 11.06.2025 నాడు రాత్రి అందాజ 09.30 గంటలకు మోర్తాడ్ గ్రామానికి చెందిన రొయ్యల సురేష్ గారు మసీద్ ఏరియా నుండి తన కార్ లో వెళుతునడగా మార్గం మద్యలో మసీద్ దగ్గర రోడ్డు పై బైక్ నిలిపి ఉన్న మహమ్మద్ షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను బైక్ తీయమని అడుగాగ వారిద్దరూ సురేష్ ని భూతు మాటలు తిట్టి అతని పై బైక్ ఎత్తివేసి, రాడ్ తో తలపై కొట్టి నారు అని అదే సమయంలో అక్కడ ఉన్న ఇంకొందర్ వ్యక్తు వారిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ని కొట్టినారు అని అని రొయ్యల సురేష్ భార్య సౌమ్య గారు ఇచ్చిన పిర్యాదు మేరకు మోర్తాడ్ ఎస్ఐ బి.విక్రమ్ యువకులపై కేసు నమోధ్ చేసి విచారణ జరిపి రొయ్యల సురేష్ పై బైక్ ఎత్తివేసి రాడ్ తో కొట్టిన షాహాబాజ్ మరియు అబ్దుల్ మజర్ లను మరియు వీరిద్దరికీ సపోర్ట్ గా వచ్చి సురేష్ ను కొట్టిన మహమ్మద్ అస్లం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ అర్బస్, మహమ్మద్ ఫయస్ లను అరెస్ట్ చేసి జైల్ కి పంపినట్లు మోర్తాడ్ ఎస్ఐ బి.విక్రమ్ తెలుపినారు మోర్తాడ్ యువకులని అడిగి తెలుసుకున్న అఖండ భూమి విలేకరిని ఇచ్చిన వివరాలు రాయల్ సురేష్ మద్యం మత్తులో కార్ నడుపుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కాడ బైకు తీయమని తిట్టడం మొదలుపెట్టిన సందర్భంలో గొడవ జరిగిందని అక్కడ ఉన్న కొందరు చెప్పారు మోర్తాడ్ ఎస్ఐ పూర్తి విచారణ జర్పినంక కేసు పెట్టాల్సి ఉండేదని బాధతో చెప్పడం జరిగింది ఏదేమైనా మోర్తాడు ఎస్ఐ ఇచ్చిన వివరాల ప్రకారం పూర్తిస్థాయిలో విచారణ జరిపినంక కేసు ఫైల్ చేసి జైలుకి పంపడం జరిగిందని మోర్తాడ్ ఎస్ఐ చెప్పిన వివరాలు

# బాధితురాలి వద్దకు.. మెజిస్ట్రేట్

బాధితురాలు నడవలేని పరిస్థితిలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా ఇరువురు కొట్లాడిన 185/2025 సీసీ నెంబర్ 391/2025 కేసులో ఇరువురు రాజి పడడంతో బాధితురాలు నడవలేని స్థితిలో ఉండడంతో మెజిస్ట్రేట్ సరళ రాణి మానవతా దృక్పథంతో కోర్టు హాల్ నుండి కిందికి వచ్చి బాధితురాలితో మాట్లాడి రాజి కుదీర్చారని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

నగరపాలక మేయర్ బి.వై. రామయ్య

27 తీర్మానాలకు స్థాయి సంఘం ఆమోదం

రూ.7.42 కోట్లతో అభివృద్ధి పనుల ఖర్చు గ్రీన్ సిగ్నల్





**కర్నూలు కార్పొరేషన్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు, అధికారులు హాజరయ్యారు. మొత్తం 27 తీర్మానాలు, రూ.7.42 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు జుబేర్, యూనూస్, విక్రంసింహ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాల్లో ముఖ్యమైనవి**

1. నగరంలో ప్రధాన కూడళ్లలో వార్నింగ్ సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయుటకు రూ.49.00 లక్షలతో సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు తీసుకున్న ముందస్తు అనుమతి పొందిన అంశమును ధృవీకరించారు.

2. దిగువ శ్రేణి సహాయకుల తుది సీనియారిటీ జాబితా ప్రకారం సబ్ ఆర్డినేట్ సర్వీసు రూల్స్ మేరకు అర్హత గల యం.డి.ఫరూఖ్, అహమ్మద్, టి.శ్రీనివాసులు, జి.సుహైల్ అహమ్మద్‌లను ఎగువ శ్రేణి సహాయకులుగా పదోన్నతి కల్పించేందు ఆమోదం తెలిపారు.

3. 4వ వార్డ్ కుమ్మరి వీధి నందు మేజర్ డ్రైన్ నిర్మాణానికి రూ.33.00 లక్షలు కేటాయింపు.

4. 7వ వార్డు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరు.

5. 8వ వార్డు పెద్దపడఖాన రూ.22 లక్షలతో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి ఆమోదం.

6. 12వ వార్డు అబ్రార్ కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ కాలువ, వడ్డేగిరి సంఘం కార్యాలయం వద్ద సిసి రహదారి నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయింపు.

7. 44వ వార్డు బాలాజీ బ్యాంగిల్స్ నందు రూ.17 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఆమోదం.

8. 44వ వార్డులో మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ పార్కు నందు రూ.24 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

9. 48వ వార్డు యన్.వి.ఆర్. హెూటల్ వద్ద రూ.30.60 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి పచ్చ జెండా ఊపారు.

10. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.37.60 లక్షలతో సిసి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

11. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్ నందు రూ.19.90 లక్షలతో సిసి రహదారి నిర్మాణం.

12. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నందు సిసి రహదారి నిర్మాణానికి రూ.46 లక్షలు కేటాయింపు.

13. 52వ వార్డు సాయిబాబా సంజీవయ్య నగర్ నందు రూ.36.80 లక్షలతో సిసి రహదారి విస్తరణకు ఆమోదం తెలిపారు.

14. 28వ వార్డు బి.ఆర్. రెడ్డి కాలనీ నందు పందిపాడు ప్రాంతం నందు రూ.49.80 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

15. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ నందు డబ్ల్యూ.బి.యం. రహదారి నిర్మాణానికి రూ.42.00 లక్షలు కేటాయింపు.

16. 35వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు రూ.25 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

17. 40వ వార్డు బాలాజీ నగర్ నందు రూ.34 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

18. 1619 వీధి కుక్కలను పట్టి వాటికీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి ఆంటిరాబిస్ వ్యాక్సినేషన్ వేసి కుక్కలు పునరుత్పత్తి కాకుండా నవోదయ వెట్ సొసైటీకు నిర్ణయించిన రేటు ప్రకారం అగు ఖర్చు రూ.24.29 లక్షలను చెల్లించుటకు ఆమోదం.

19. నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, పార్కింగ్ స్థలాలను 2025 -2026 ఒక సంవత్సరమునకు గాను రోజు వారి ఫీజులు వసూలు చేయు హక్కును లీజుకు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.

20. ఇండోర్ స్టేడియం, క్రికెట్ %ఓ% టెన్నిస్ కోర్టు, స్కేటింగ్ కోర్టులకు సంబంధించి లీజుదారుల లీజు హక్కును రద్దు పరుస్తూ లీజుదారులు చెల్లించవలసిన బకాయిలను రెంట్ రికవరీ ఆక్ట్ ద్వారా వారి నుండి వసూలు చేయుటకు తగు చర్యలు తీసుకొనుచు మరియు తిరిగి వాటిని ఇతరులకు బహిరంగ వేలం ద్వారా లీజు నిర్వహణ బాద్యతల హక్కును కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.

21. ఐటిసి కంపేనికి ఎదురుగా క్రిష్ణా నగర్ ఫ్లై ఓవర్ దగ్గర ఉన్న వెండర్ జోన్‌ను స్థానిక కార్పొరేటర్ అభ్యర్థన మేరకు ప్రస్తుత లీజుదారుడికే మరో 3 సంవత్సరముల కాలమునకు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.

22. 19వ వార్డు మదర్ ల్యాండ్ నందు రూ.49.50 లక్షలతో బిటి రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

23. 20వ వార్డు సనత్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రూ.35 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్.

24. 20వ వార్డు వాసవి నగర్ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు.

25. రాజ్‌విహార్ సమీపంలోని సుంకులమ్మ ఆలయం నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు హంద్రీ తీరాన ఒడ్డును పటిష్టం చేసేందుకు రూ.50 లక్షలు మంజూరు చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 న యోగా ప్రదర్శనలు

6149 వేదికల్లో నిర్వహించే యోగా

కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు కలెక్టరేట్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ శనివారం ఉదయం 07 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదిక ల్లో నిర్వహించే యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేదికల వద్ద యోగా మ్యాట్లు, త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆన్లైన్ లో నమోదు చేసుకున్న యోగా ఔత్సాహికులు, యోగా శిక్షకులు చురుగ్గా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు 10,91, 993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మెడికల్ ఆఫీసర్, ఆయుష్ డాక్టర్లను నియమించామని,వీరు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ దైనందిన జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలి




డోన్ ఆర్డిఓ నరసింహులు





**కొలిమిగుండ్ల / నంద్యాల ప్రతినిధి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం, మహానంది తదితర పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వజ్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.

# యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కారాదు

సెట్కూరు సీఈఓ డా!! కె.వేణుగోపాల్





**నంద్యాల రూరల్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కొమ్మేమర్రి, డ్.హుస్సేనాపురం, నంద్యాల జిల్లా నందు డ్రగ్స్ దుర్వినియోగం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థులు చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు అయ్యే ప్రమాదం ఉందని కావున యువత మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని. డ్రగ్స్ వ్యాపారులు, విద్యార్థులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని డ్రగ్స్ వాహకులుగా వాడుకునే ప్రమాదం ఉందని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాత్కాలిక ఆనందం కొరకు సరదాగా ప్రారంభించిన చెడు అలవాట్లే దుర్వ్యసనాలుగా మారుతాయి, వీటివల్ల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో అనుబంధాలు తగ్గిపోయి, ఆర్థిక ఇబ్బందులు ఎదురు కొంటారని, జ్ఞాపక శక్తి తగ్గి చదువు పట్ల అనాసక్తి కలుగుతుందని, ఉద్వేగాలు నియంత్రణలో ఉండవని కావున ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడ ను హాబీగా అలవర్చుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


# వైస్ చైర్మన్ కు ఘన సన్మానం..





**వెల్దుర్తి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పుల్లగుమ్మి నాగేశ్వర్రెడ్డి ని పత్తికొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయిన సందర్భంగా గ్రామ సచివాలయానికి సంబంధించిన ఉద్యోగులు శుక్రవారం సచివాలయం నందు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పత్తికొండ మార్కెట్ యార్డ్ కు తమ వంతు సేవలందించి అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పుల్లగుమ్మి గ్రామ సచివాలయ ఉద్యోగులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.

**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## రహమాత్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించి సంచార ముస్లిం లు



**కరీంనగర్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమితులై తొలి సారిగా కరీంనగర్ కు విచ్చేసిన రహమత్ హుస్సేన్ ను ఐబీ గెస్ట్ హౌస్ లో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్, రాష్ట్ర కోశాధికారి ఎండి షాదుల్లా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, సెక్రటరీ ఎండి రియాజ్, జాయింట్ సెక్రటరీ ఫరూక్, అంకుస్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు నాయుడుకు వందనం



**వెల్దుర్తి జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామములో టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు స్వగృహం నందు శుక్రవారం విద్యార్థులు తల్లికి వందనం అనే పథకం నుండి విద్యార్థుల తల్లుల ఖాతాల నందు ఒక్కో విద్యార్థికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతా నందు జమ అయిన సందర్భంగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వందనం చేసి పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనందంతో పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి - జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి,





**నంద్యాల అర్బన్ జూన్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఉపాధి కల్పనా శాఖ మరియు జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ), డోన్ నందుఉపాధి అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీ పి.సోమ శివా రెడ్డి మాట్లాడుతూ %×॥×% (ఐటిఐ) శిక్షణ పూర్తి చేసిన వారికీ ప్రభుత్వ రంగం తో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా పుష్కలమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఉద్యోగాలని చిన్న చూపు చూడకూడదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందులో చేరి అనుభవం పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తులు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగం చేస్తూ కూడా దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, స్వయంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికీ బ్యాంకు అధికారులతో మాట్లాడి లోన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంధ్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద రెడ్డి, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

**నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:**

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

**చల్లటి నీటిలో ఉతకాలి:**

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

**అల్యూమినియం ఫాయిల్ వాడండి:**

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

**వెనిగర్ కలిపి కడగాలి:**

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.


**ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:**

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

**ఉప్పు వాడండి**

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

# వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి



కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

# బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హెూటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# 'భైరవం' మూవీ రివ్యూ




**నటీనటులు: బెల్లంకొండ శ్రీనివాస్-నారా రోహిత్-మంచు మనోజ్-అదితి శంకర్- ఆనంది-దివ్య పిళ్లై-సంపత్ రాజ్-శరత్ లోహితశ్వ-వెన్నెల కిషోర్-రాజా రవీంద్ర-అజయ్ తదితరులు**
**సంగీతం: శ్రీ చరణ్ పాకాల**
**ఛాయాగ్రహణం: హరి కె. వేదాంతం**
**మాటలు: సత్యర్షి-తూమ్ వెంకట్ నిర్మాత: కేకే రాధామోహన్**

## స్క్రీన్ ప్లే-దర్శకత్వం:

విజయ్ కనకమేడల బెల్లంకొండ శ్రీనివాస్..నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ఈ ముగ్గురు యువ కథానాయకుల ఆసక్తికర కలయికలో తెరకెక్కిన చిత్రం.. భైరవం. కెరీర్లో గ్యాప్ వచ్చింది.. పైగా సరైన సక్సెస్ అందుకునీ చాలా కాలమైంది. ఈ స్థితిలో ఈ ముగ్గురూ కలిసి చేసిన 'భైరవం' ఆసక్తికర ప్రోమోలతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'నాంది' ఫేమ్ విజయ్ కనకమేడల రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే థియేటర్లలోకి దిగింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

తూర్పు గోదావరి జిల్లాలో దేవీపురం అనే ఊర్లో వారాహి అమ్మవారి గుడికి సుదీర్ఘ చరిత్ర ఉంటుంది. ఎన్నో ఏళ్లుగా ఆ గుడి ధర్మకర్తగా ఉన్న పెద్దావిడ మనవడు గజపతి వర్మ (మంచు మనోజ్). అతడి అనుచరుడైన శీను ఒక అనాథ. గజపతి అంటే శీనుకు ప్రాణం. తనకోసం ఏమైనా చేస్తాడు. గజపతి, వరద (నారా రోహిత్) ప్రాణ స్నేహితులు. ఈ ముగ్గురు కలిసి మెలిసి సాగుతూ ఊరికి ఏ కష్టం రాకుండా చూసుకుంటూ ఉంటారు. ఐతే దేవాదాయ మంత్రి (శరత్ లోహితశ్వ) కన్ను ఆ గుడికి సంబంధించిన వెయ్యి కోట్ల విలువైన భూమి మీద పడుతుంది. ఒక సమస్యలో చిక్కుకున్న గజపతికి సాయం చేసే క్రమంలో అతడి ద్వారానే గుడి భూమిని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తాడు మంత్రి. దీని వల్ల గజపతి - వరద మధ్య గొడవ మొదలవుతుంది. ఆ గొడవ ఎక్కడిదాకా వెళ్ళింది... ఇందులో శీను పాత్ర ఏంటి.. చివరికి ఈ ముగ్గురి జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

ఓటీటీల పుణ్యమా అని అన్ని భాషల సినిమాలనూ అందరూ చూసేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం రీమేక్స్ అన్నవి కత్తి మీద సాములా తయారయ్యాయి. ఒక సినిమా రీమేక్ అని తెలియగానే.. దాని విశేషాలన్నీ బయటికొచ్చేస్తున్నాయి. జనం ఒరిజినల్ చూసేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో చర్చలు పెట్టేస్తున్నారు. దీంతో కథ పరంగా ఎగ్జైట్మెంట్ ఉండట్లేదు. ఫలితాలు తేడా కొట్టేస్తున్నాయి. అయినా రీమేక్స్ ఏమీ ఆగిపోవట్లేదు. ఐతే మాతృకను ఉన్నదున్నట్లు తీయకుండా.. మార్పులు చేర్పులతో కొత్త లుక్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు ఫిలిం మేకర్స్. 'గబ్బర్ సింగ్'తో హరీష్ శంకర్ మొదలుపెట్టిన ఈ ట్రెండుని వేరే దర్శకులూ అందిపుచ్చుకుంటున్నారు. 'నాంది'తో తెలుగు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన విజయ్ కనకమేడల కూడా 'గరుడన్' రీమేక్ 'భైరవం'తో అదే చేశాడు. మూల కథను అలాగే ఉంచి.. ట్రీట్మెంట్ అంతా మార్చేశాడు విజయ్. ఇమేజ్ ఉన్న హీరోలు తోడవడంతో వారికి తగ్గట్లు ఆయా పాత్రలకు హీరోయిజం జోడించడంతో పాటు యాక్షన్ ప్రధానంగా కథను నడిపించి దీన్నొక మాస్ మూవీలా మార్చాడు. మాతృకతో పోలిస్తే కథలో పట్టు కొంచెం తగ్గినట్లు అనిపించినా.. మాస్ ప్రేక్షకులకు నచ్చే అంశాలుండడంతో ఈ సినిమా ఆ వర్గం ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది. తమిళంలో కమెడియన్ సూరి నటించిన సీరియస్ మూవీ.. గరుడన్. తన ఇమేజ్ కు తగ్గట్లే తన పాత్ర హీరోలా కాకుండా ఒక సహాయ పాత్రలా కనిపిస్తుంది. అతనే కాక మిగతా ముఖ్య పాత్రల్లో కూడా ఇమేజ్ లేని నటులే చేయడంతో ఫోకస్ అంతా కథ మీదే నడిచింది. ఐతే తెలుగులోకి వచ్చేసరికి శ్రీనివాస్ లాంటి మాస్ ఇమేజ్ ఉన్న నటుడు హీరో పాత్ర చేయడం.. మంచు మనోజ్,నారా రోహిత్ లు మరొక సమ ప్రాధాన్యత ఉన్న కీలక పాత్రలలో నటించడంతో వారి ఇమేజ్ లకు తగ్గట్లు.. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు ఈ సినిమాకు 'మాస్' టచ్ ఇచ్చాడు దర్శకుడు. ముగ్గురు హీరోలు ఉండటం తో ఈ కథకు భారీతనం తోడైంది. యాక్షన్ బ్లాక్స్ ఒక లెవెల్లో తీశారు. ప్రస్తుతం 'డివైన్' ఎలిమెంట్స్ తీసుకుని వాటికి భారీతనం జోడించడం ట్రెండు. 'భైరవం'లో కూడా అదే చేశారు. 'కాంతార'ను గుర్తు చేసేలా హీరో పాత్రకు ఒక ప్రత్యేక లక్షణాన్ని జోడించి.. రెండు కీలకమైన ఎపిసోడ్లలో అతడితో తాండవం చేయించడం మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. డబ్బు మీద ఆశ ఎలాంటి బంధాన్నయినా దెబ్బ తీస్తుందనే కాన్సెప్ట్ తో తెరకెక్కిన కథ ఇది. ఆ పాయింటుని ముఖ్య పాత్రల ద్వారా బలంగానే చెప్పారు. 'గరుడన్'కు ఇచ్చిన మాస్ టచ్ బాగున్నా.. భారీతనం ఆకట్టుకున్నా.. మాతృకతో పోలిస్తే కథ పలుచనైపోవడం కొంత ప్రతికూలంగా మారింది. సినిమా అంతా అయ్యేసరికి యాక్షన్ ఘట్టాలు గుర్తుంటాయి.. కథ-పాత్రలు అంత బలమైన ముద్ర వేయవు. ఇందులో అసలు హీరోకు హీరోయిన్.. ఆమెతో లవ్ ట్రాక్ పెట్టాల్సిన అవసరమే కనిపించదు. కానీ బలవంతంగా ఒక ట్రాక్ ఇరికించడమే కాక.. శ్రీనివాస్ పక్కన అస్సలు సూట్ కాని అదితి శంకర్ ను పెట్టి.. సినిమాలో అస్సలు సింక్ కాని మాస్ పాటలకు ఇద్దరితో స్టెప్పులేయించారు. వెన్నెల కిషోర్ తో చేయించిన ప్రాస కామెడీ ఓకే అనిపిస్తుంది. వీటిని పక్కన పెడితే.. శ్రీనివాస్-నారా రోహిత్-మనోజ్ చేసిన మూడు ముఖ్య పాత్రలు.. వాటిలో ఆయా నటుల పెర్ఫామెన్స్ సినిమాను డ్రైవ్ చేశాయి. 'గరుడన్'లో సన్నివేశాలు సహజంగా సాగితే.. 'భైరవం'లో కొంచెం డ్రమటిగ్గా అనిపిస్తాయి. మన ప్రేక్షకుల అభిరుచి.. ముఖ్య పాత్రధారుల ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకుని ప్రతిదీ భారీగా ఉండాలని చేసిన ప్రయత్నం వల్లే ఈ మార్పు కనిపిస్తుంది. తొలి గంటలో 'భైరవం' మామూలుగానే అనిపించినా.. ప్రి ఇంటర్వెల్ ఎపిసోడ్ నుంచి కథ మలుపు తిరుగుతుంది. మనోజ్ పాత్రలో కొత్త కోణం బయటికి రావడంతో కథ కూడా మలుపు తిరుగుతుంది. అక్కడి నుంచి దర్శకుడు రేసీ స్క్రీన్ ప్లేతో సినిమాను నడిపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్ ఒక్కసారిగా ప్రేక్షకులను ఉలికిపాటుకు గురి చేస్తుంది. శ్రీనివాస్ పాత్రకు పూనకం వచ్చే సన్నివేశంతో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తుంది. ద్వితీయార్ధంలో కథ మరింత రక్తి కడుతుంది. మలుపులు ఆకట్టుకుంటాయి. చివరి అరగంటలో ఎమోషన్ బాగా పండింది. పతాక సన్నివేశాలను భారీగా తీర్చిదిద్దారు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో ఉండే ఎమోషన్నే క్లైమాక్సులో కూడా వర్కవుట్ చేశాడు దర్శకుడు. కథనం కొంచెం ఎగుడు దిగుడుగా సాగినా.. 'భైరవం'.. మాస్ ప్రేక్షకులను బాగానే ఎంగేజ్ చేస్తుంది.




## నటీనటులు:

బెల్లంకొండ శ్రీనివాస్.. నారా రోహిత్..మంచు మనోజ్.. .. ఈ ముగ్గురికీ 'భైరవం'లో సమాన ప్రాధాన్యం ఉన్న పాత్రలే దక్కాయి. శ్రీనివాస్ క్యారెక్టర్, తన నటన మాస్ కు నచ్చేలా సాగాయి. తన బలమైన మాస్-యాక్షన్ సీన్లలో శ్రీనివాస్ ఇంపాక్ట్ చూపించాడు. ఇంటర్వెల్ ఎపిసోడ్లో పూనకంతో ఊగిపోయే సీన్లో.. అలాగే పతాక సన్నివేశాలో శ్రీనివాస్ బాగా చేశాడు. ఈ ఎపిసోడ్లలో పెర్ఫామెన్స్ స్టాండౌట్ గా నిలిచింది. నారా రోహిత్ తన మార్కు సటిల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. మిడిలేజ్డ్ క్యారెక్టర్ కు తగ్గ ఆహార్యంతో అతను కనిపించాడు. కెరీర్లో చాలా గ్యాప్ వచ్చినా రోహిత్ కాన్ఫిడెన్స్ ఏమి తగ్గలేదు. ఇలాంటి పెర్ఫామర్ ఎందుకు సినిమాలకు దూరంగా ఉన్నాడనిపిస్తుంది. నిజాయితీ పెద్దరికం ఉన్న పాత్రా తో రోహిత్ చాల పాజిటివ్ గా కనిపించారు . ఇక డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో మంచు మనోజ్ కూడా అదరగొట్టాడు. బేస్ వాయిస్ తో అతను చెప్పిన డైలాగ్స్ బాగానే పేలాయి. కొన్ని చోట్ల క్యారెక్టర్.. యాక్టింగ్ మరీ లౌడ్ అనిపించినా.. ఈ సినిమా పరిధిలో ఓకే. బెల్లంకొండకు జోడిగా నటించిన డైరెక్టర్ శంకర్ కూతురు అదితి తన పక్కనే కాక సినిమాలో ఏమాత్రం కుదరలేదు. తన స్క్రీన్ ప్రెజెన్స్, మేకప్ తేడా కొట్టాయి. తన ట్రాక్ కూడా మిస్ ఫైర్ అయింది. దివ్య పిళ్ళై.. ఆనంది తమ పాత్రల్లో బాగానే ఒదిగిపోయారు. జయసుధ.. సంపత్ రాజ్.. సహాయ పాత్రల్లో ఓకే అనిపించారు. విలన్ పాత్రల్లో శరత్ లోహితశ్వ.. అజయ్ బాగానే చేశారు.

## సాంకేతిక వర్గం:

'భైరవం'లో సాంకేతిక విభాగాల పనితీరు ఓకే. శ్రీ చరణ్ పాకాల పాటలు సాధారణంగానే అనిపించినా.. నేపథ్య సంగీతంతో అదరగొట్టాడు. యాక్షన్, ఎమోషనల్ ఎపిసోడ్లలో మంచి ఊపుతో సాగింది ఆర్ఆర్. హరి వేదాంతం ఛాయాగ్రహణం ఆకట్టుకుంటుంది. విజువల్ గా సినిమా బాగుంది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. బాగా ఖర్చు పెట్టారు. తెరపై భారీతనం కనిపిస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్.. క్లైమాక్స్ ఎపిసోడ్లను భారీగా తీశారు. దర్శకుడు విజయ్ కనకమేడల.. తమిళంలో కథా ప్రాధాన్యంతో నడిచే 'గరుడన్'కు తెలుగులో మాస్-యాక్షన్ టచ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ప్రస్తుత ట్రెండుకు తగ్గట్లు కొన్ని అంశాలను ఈ కథకు బాగానే అడాప్ట్ చేశాడు. యాక్షన్ ఎపిసోడ్లను బాగా తీసిన విజయ్.. కథనం మీద ఇంకొంచెం శ్రద్ధ పెట్టాల్సింది.

**చివరగా:**
**భైరవం.. మాస్ కు కిక్కు**
**రేటింగ్ - 2.5/5**

# వీరమల్లు దూకుడు పెంచాల్సిందే..!




హరి హర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందని ఫ్యాన్స్ లో కూడా పెద్దగా ఎగ్జైట్ మెంట్ కనిపించట్లేదు. వీరమల్లు సినిమా ప్రమోషన్స్ పై కూడా ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా ఎట్టకేలకు జూన్ 12న రిలీజ్ అవుతుంది. శ్రీ సూర్య మూవీస్ బ్యానర్ లో ఏ.ఎం రత్నం నిర్మించిన ఈ సినిమాను క్రిష్ జాగర్లమూడి మొదలు పెట్టగా మధ్యలో జ్యోతి కృష్ణ టేకోవర్ చేసి పూర్తి చేశాడు. వీరమల్లు పార్ట్ 1 జూన్ 12న రిలీజ్ కాబోతుంది. ఐతే రెగ్యులర్ గా పవర్ స్టార్ సినిమా మరో రెండు వారాల్లో రాబోతుంది అంటే ఒక రేంజ్ లో హడావిడి ఉండేది. కానీ వీరమల్లు విషయంలో అదేది కనిపించట్లేదు. టైటిల్ హరి హర వీరమల్లు సినిమా రిలీజ్ అవుతుందని ఫ్యాన్స్ లో కూడా పెద్దగా ఎగ్జైట్ మెంట్ కనిపించట్లేదు. వీరమల్లు సినిమా ప్రమోషన్స్ పై కూడా ఫ్యాన్స్ అసంతృప్తిగా ఉన్నారు. సినిమాను నాలుగేళ్లకు పైగా తీశారు. రిలీజ్ టైం లో ప్రమోషన్స్ కూడా సంతృప్తికరంగా లేవని అంటున్నారు. ఎంత పవర్ స్టార్ సినిమా అయినా కూడా ప్రమోషన్స్ కంపల్సరీ.. ఈమధ్య స్టార్ సినిమాలకు కూడా బీభత్సమైన ప్రమోషన్స్ చేస్తేనే ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. ఈ ప్రమోషన్స్ లో ముఖ్యంగా ఆడియన్స్ లోకి సినిమాను తీసుకెళ్లేలా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. పవన్ కళ్యాణ్ ఈ సినిమా ప్రమోషన్స్ కి ఇంటర్వ్యూస్ ఇస్తారా లేదా అన్నది క్లారిటీ లేదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వచ్చి సినిమా గురించి చెప్పే అవకాశం ఐతే ఉంది. ఇక మొత్తం బాధ్యత అంతా కూడా మిగతా కాస్ట్ మీద వేసుకోవాల్సిన అవసరం ఉంది. హరి హర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. చిత్ర యూనిట్ ఆమెతో అయినా ఇంటర్వ్యూస్ ప్లాన్ చేయాలి. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! పవన్ పూర్తి స్థాయి పాలిటిక్స్ లో బిజీ అవ్వడం వల్ల ఆయన నటించిన సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనే టైం లేకుండా పోయింది. అసలే ముందునుంచి ఫ్యాన్స్ కి వీరమల్లు మీద అంతగా గురి లేదు రిలీజ్ రెండు వారాలే ఉన్నా ప్రమోషన్స్ కూడా పెద్దగా చేయట్లేదు అనుకుంటున్నారు. మరి వీరమల్లు యూనిట్ ఈ విషయంలో కాస్త ఫోకస్ చేసి ప్రమోషన్స్ మీద దృష్టి పెడితే బాగుంటుంది. ఐతే పవర్ స్టార్ సినిమా కాబట్టి ఓపెనింగ్స్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండది. సో మొదటి ఆట టాక్ బాగుంది అంటే సినిమా హిట్ అయినట్టే లెక్క.

# ఆ టైమ్ లో బాలీవుడ్ ను వదిలేద్దామనుకున్నా



రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల కిందట వచ్చిన భలే మంచి రోజు సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన వామికా గబ్బి ఆ తర్వాత ఇక్కడ కనిపించలేదు. వామికా ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 ఏళ్లవుతుంది. కెరీర్ స్టార్టింగ్ లో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తుంది. రీసెంట్ గా కీర్తి సురేష్ నటించిన బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వామికా గబ్బి ఆ సినిమాతో మంచి గుర్తింపే దక్కించుకుంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే వామికాకు ప్రస్తుతం ఆఫర్లు బాగానే వస్తున్నాయి. త్వరలోనే వామికా నుంచి వరుస సినిమాలు రానున్నాయి. భలే మంచి రోజు తర్వాత ప్రస్తుతం తెలుగులో అడివి శేష్ తో కలిసి జీ2 సినిమాలో నటిస్తోంది వామికా. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! తెలుగు, తమిళ, పంజాబీ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న వామికా సినిమాలతో పాటూ వెబ్ సిరీస్ల్లో కూడా నటిస్తోంది. రీసెంట్ గా వామికా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కింది. ప్రస్తుతం పలు భాషల్లో బిజీగా ఉన్న వామికా 2019లో బాలీవుడ్ ను వదిలి వెళ్లిపోవాలని అనుకున్నట్టు కామెంట్ చేసి అందరినీ ఆశర్చపరిచింది. అయితే బాలీవుడ్ ను విడిచి వెళ్లాలనుకోవడానికి రీజన్ ను మాత్రం వామికా బయటపెట్టలేదు. దాంతో పాటూ తాను కేవలం లండన్ వెళ్లేందుకు మాత్రమే 83 అనే సినిమాలో చిన్న క్యారెక్టర్ లో నటించానని, ఆ ఎక్స్పీరియెన్స్ తనలో యాక్టింగ్ పట్ల ఇష్టాన్ని పెంచిందని వామికా వెల్లడించింది. కబీర్ ఖాన్ దర్శకత్వంలో తెరకెక్కిన 83 సినిమాలో వామికా అన్ను లాల్ పాత్రలో కనిపించింది.

# శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?



ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతార సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. కమల్ హాసన్ బోల్డ్ స్టేట్మెంట్.. శివరాజ్ కుమార్పై విమర్శల వెల్లువ! ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి. టాలీవుడ్ డాన్సింగ్ క్వీన్ గా శ్రీలీల ఇప్పటికే టాప్ లీగ్ లో ఉండగా ఇక నెక్స్ట్ సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559